# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 15, జూలై 2023 | 16 పేజీలు


## సమాజ సేవలో వ్యాపారుల పాత్ర అభినందనీయం

సాయుధ రైతాంగ పోరాటానికి ఊతమిచ్చింది వ్యాపారులే

16న సేవాంకిత సభ ఇష్టాగోష్టిలో మంత్రి జగదీష్‌రెడ్డి



16లో...

# ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన

- ఈవిఎం ప్రదర్శనా కేంద్రం ప్రారంభం
- రిటర్నింగ్ అధికారుల నియమాకం
- ఓటర్ల తుది జాబితా అక్టోబర్ 4న విడుదల



ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర శాసనసభకు గడువు దగ్గర పడుతుండడంతో ఎన్నికల నిర్వహణకు త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో నోటిఫికేషన్ రావచ్చంటున్నారు. ఈ క్రమంలో అధికారులు ఇప్పటి నుండే ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఎన్నికల నిర్వహణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వివిప్యాట్‌ల వినియోగం కీలకమైనందున జిల్లా వ్యాప్తంగా ఓటర్లకు అవగాహన కల్పించే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. గత నెలలో ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిప్యాట్స్, ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి గావించారు. వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో చెకింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నెల 12న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రదర్శన కేంద్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్‌పి రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఓటు ఎలా వేయాలి? అనంతరం వివిప్యాట్స్ పరిశీలించడం

2లో..

## జిల్లాలో ఓటర్ ముసాయిదా జాబితాను పకడ్బందీగా చేయాలి

టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో రాష్ట్ర ఎన్నికల అధికారి



2లో...

## శాంతి భద్రతల పరిరక్షణే తెలంగాణ పోలీస్ లక్ష్యం



8లో...

## అభివృద్ధిపథంలో పారిశ్రామిక రంగం: జయేష్ రంజన్



16లో...

## గుత్తా పొద్దు తిరుగుడుపువ్వు

- ఊసరవెల్లి తరహాలో నేను రంగులు మారను
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి



16లో...




# ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన

మొదటి పేజీ తరువాయి

వాటి పనితీరు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి అపోహలు తొలగిస్తున్నారు. రాజకీయ పక్షాల నాయకులకు నమూనా ఎన్నికల నిర్వహణకు కూడా నిర వ్వహించి సందేహాలను నివృతి చేశారు. జిల్లాలోని కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో రెండు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేసి ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమం కొనసాగుతుంది. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లలో ముందస్తుగా నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే మొబైల్ వాహనాలు గ్రామాల్లో ఓటర్లకు, ఈవిఎంల వినియోగంపై పూర్తి స్థాయి అవగాహన కల్పించే పనిలో పడ్డారు. రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ రాష్ట్ర ఎని ్నకల అధికారి ఈ నెల 13న ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించారు. ఆయా మండలాల తహసీల్దార్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా ఎన్నికల విధులను నిర్వహించాలని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, భువనగిరికి ఆర్‌డీవోలు రిటర్నింగ్ అధికారులుగా విధులు నిర్వహించాలని ఉత ్తర్వుల్లో ఆదేశించారు. నాగార్జునసాగర్‌కు అదనపు కలెక్టర్(రెవిన్యూ, నల్లగొండ), మునుగోడుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఆర్అండ్ఆర్ ఎల్‌-ఎ యూనిట్‌-2 నల్లగొండ), నకిరేకల్‌కు(స్థానిక సంస్థలు) నల్లగొండ, తుంగతుర్తికి అదనపు కలెక్టర్(రెవిన్యూ) సూర్యాపేట, ఆలేరుకు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), యాదాద్రి భువనగిరిలను రిటర్నింగ్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇదిలా ఉండగా ఓటర్ల ముసాయిదా జాబితా ఆగస్టు 21న విడుదల చేయనున్నారు. ముందుగా ఆగస్టు 2న చేస్తామని పేర్కొన్నప్పటికీ ఎన్నికల సంఘం షెడ్యూలు మార్పు చేస్తూ ఆగస్టు 21న ముసాయిదా జాబితా విడుదల చేయాలని ఆదేశించింది. ఎన్నికల వాతావరణం నెలకొనడంతో ఓటర్ల జాబితాల్లో తప్పులు దొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తప్పులు సరిచేయడం, కొత్త ఓటర్ల నమోదుతో పాటు చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించిన అనంతరం అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం సదరు అభ్యంతరాలను పరిశీలిస్తారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే ఇంకా ఏమైనా తప్పులు ఉంటే తిరిగి పరిశీలిస్తారు. ఓటర్ల తుది జాబితా మాత్రం ఎన్నికల సంఘం ముందుగా ప్రకటించిన మాదిరిగానే అక్టోబర్ 4న విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఓటర్ల తుది జాబితాను రూపొందించేందుకు అధికార యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. చనిపోయిన వారి పేర్లను సైతం కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తిగా తెలుసుకున్న అనంతరమే తొలగిస్తున్నారు. జిల్లాలో కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నాలుగు నియోజకవర్గాల్లో 9,14,191 మంది ఓటర్లు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు సమావేశాలు నిర్వహించడం ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల ప్రకటనకు సంబంధించి షెడ్యూల్ రూపొందించడం, ఈవిఎంలపై అవగాహన కల్పించడం ఓటర్ల తుది జాబితా అక్టోబర్ 4న ప్రకటించనున్నందున త్వరలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# జిల్లాలో ఓటర్ ముసాయిదా జాబితాను పకడ్బందీగా చేయాలి

-టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో రాష్ట్ర ఎన్నికల అధికారి




**భువనగిరి ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు ముసాయిదా జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రెండవ విడత ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసే ముందు వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్తాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపధ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 కింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, పోలీంగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్, త్రాగునీరు, అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహన కోసం డిస్ట్రిక్ట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహన కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివి ప్యాట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, స్వీప్ కార్యక్రమాల నిర్వహనపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. ఈవిఎం, వివి ప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూములకు మంచి భద్రత కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరిస్తూ.. జిల్లాలో ప్రత్యేక ఓటరు సవరణ 2023 కార్యక్రమంలో ఫారం 6, 7, 8 సంబంధించి 20,449 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటిలో 14,863 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని, 810 తిరస్కరించడం జరిగిందని, 4776 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు భూపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమండలంగా డిండిని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



**డిండి, జూలై 14 ప్రభాతవార్త :** డిండి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎంపిపి మాధవరం సునీతజనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భగీరథ ద్వార గ్రామాల్లో సురక్షిత త్రాగునీటి అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్మశాన వాటికలను, డంపింగ్ యార్డులను,పల్లెపకృతి వనాలు పూర్తి చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలని,.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు సర్వతోముఖా భివృద్ధి చెందుతున్నా యన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడిం చారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి సూచించారు. పనులలో అధికారులు అలసత్వం వహించ వద్దు అని అన్నారు. అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజా ప్రతినిధులు తమ గ్రామాలకు అభివృద్ధి కోసం అడిగే పనులను తప్పకుండా చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, అధికారులు ప్రతి ఒక్కరు తమ యొక్క విద్యుక్త ధర్మాన్ని పాటించాలన్నారు. మండలానికి సంబంధించి అన్ని విధాలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో డిండి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ మాధవన్ సునీత జనార్దన్ రావు అన్నారు. తాము గతంలో నిర్వహించిన సమావేశం దృష్టికి తెచ్చిన సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో పేర్కొనగా సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఎమ్మెల్యే ఆయా శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ వాటర్ సరిగా సరఫరా కాకపోవడంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డిండి సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపీటీసీ ఏటి రాధిక కృష్ణ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిండి గ్రామపంచాయతీకి నాలుగు లక్షల లీటర్ల వాటర్ సరఫరా చేస్తున్నామని తెలపడంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఆ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో సగం వాటర్ సరఫరా చేసిన డిండి గ్రామపంచాయతీకి ఇబ్బందులు తలెత్తవని దిండి గ్రామపంచాయతీకి వాటర్ సమస్య రాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు విద్యుత్ సమస్యలపై ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,జడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు, ఎంపిడిఓ గిరిబాబు, తహసీల్దార్ చంద్రశేఖర్ మండల స్పెషల్ ఆఫీసర్ బీరప్ప, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధశాఖల అధికారులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లగారి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తిర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి..



**చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త** : ఎల్లగిరి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బృందావన్ కంపెనీ ఎండి బి.రామయ్య రూ.30 లక్షల సహకారంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను శుక్రవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సర్పంచు రిక్కల ఇందిర సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రిక్కల భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచు సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు కొత్త యాదయ్య, రిక్కల బాలక్రిష్ణారెడ్డి, కందగట్ల యాదిరెడ్డి, కె.సంతోష, సామ పద్మ, మారగోని పద్మ, మెట్టు నర్సిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, కొత్త పర వ్వతాలు, మండల పార్టీ అధయ క్షులు నిరంజన్, గుర్రం కొండల్, బచ్చు రామకృష్ణ, నాయకులు వెంకటరామ్‌రెడ్డి, శ్రీశైలం, ఎం.పద్మ, ఎండి.ఇబ్రహీం, సుగుణమ్మ, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్ష్మమ్మ, జంగారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# పేదలు ఆత్మగౌరవంగా బతికేందుకు డబుల్ బెడ్‌రూమ్ పథకం

## అభివృద్ధి - సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

**మోతె, జూలై 14 ప్రభాతవార్త :** పేదలు ఆత్మగౌరవంగా బతికేందుకు సీఎం కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ పథకం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ. 4,53,60,000తో నిర్మించిన 60 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇళ్లు లేని అర్హులకు అందించాలనే లక్ష్యంతో నిర్మించారన్నారు. అభివృద్ధి - సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని ఆయ్న తెలిపారు. గత ప్రభుత్వాలు ఇరుకు గదులు, ఇబ్బందులతో కూడిన నిధులు, అతి తక్కువ వ్యయంతో అరకొర వసతులతో ఇచ్చిన ఇండ్లు కాకుండా నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా వ్యవహరిస్తుందని తెలిపారు. త్వరలో స్వంత స్థలం ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి గృహలక్ష్మి పథకం రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు లేకుండా ఎంపికలో పారదర్శకత పాటిస్తూ ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించిన ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటామని లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపిపి ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు వెంకటరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ డైరెక్టర్ పదవి కాలం పొడిగింపు

**నార్కట్‌పల్లి, జూలై 14 (ప్రభాతవార్త)**

మహాత్మాగాంధి విశ్వ విద్యాలయంలో హాస్టల్స్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న డా॥ప్రేమ్ సాగర్ పదవి కాలం ముగియడంతో తననే మరలా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మల కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఆయనే కొనసాగు తారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు సిబ్బంది, అధికారులు మరియు విద్యార్థుల సహకారంతోనే తన విధులను ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వర్తించగలిగానని , తనపై నమ్మకంతో పదవీ కాలం పెంచడంపట్ల ఆయన ఉపకులపతికి మరియు రిజిస్ట్రార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.హాస్టల్స్ డైరెక్టర్‌గా తిరిగి పియమించడంపట్ల తోటి అధ్యాపకులు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకోవాలి

**నార్కట్‌పల్లి, జూలై 14 (ప్రభాతవార్త)**

మహాత్మాగాంధి విశ్వ విద్యాలయంలో త్వరలో జరుగనున్న మూడవ స్నాతకోత్సవానికి జులై 20 లోపు దరఖాస్తులను సమర్పించాలని పరీక్షల నియంత్రణ అధికారి డా॥మిర్యాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని యూజి మరియు పిజి 2017-18, 2018-19, 2019-20, 2020-21 విద్యా సంవత్సరాలకు సంబం ధించిన విద్యార్థులు తమ డిగ్రీ పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా విద్యా సంవత్స రాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందుకోనున్న విద్యార్థుల జాబితాను సైతం కళాశాలల ప్రిన్సిపాళ్ళకు అందిచినట్లు తెలియ జేశారు. బంగారు పతకాలను సాధించ నున్న విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్లో కానీ ఆఫ్‌లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కేతేపల్లి, జూలై 14, (ప్రభాతవార్త):**

కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో పచ్చల పార్వతీ సోమే శ్వరాలయం పునఃనిర్మాణ పనులలో భాగంగా 65వ జాతీయ రహదారి నుండి మల్లన్న గుట్ట ఆలయం పైకి వెళ్లేందుకు ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదే శించారు. వీరితో పాటు దేవస్థాన కమిటీ చైర్మన్ కె. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

**మునగాల, జూలై 14 (ప్రభాతవార్త)**



గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం సమ్మెకు కెవిపిఎస్ పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్ 51 మూలంగా కార్మికులపై తీవ్ర పనిభారం పడుతుందన్నారు. కార్మికులు విధుల్లో లేక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని సమ్మెపై ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చేయాలని, సర్పంచ్‌లు చేస్తున్న తీర్మానాలను ప్రభుత్వం పరిగణన లోకి తీసుకోవాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గ్రామపంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. పంచాయితీ కార్మి కుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు వారి సమ్మెకు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం, నాగార్జున, చంద్రశేఖర్, పరశురాం, బజారు వెంకయ్య, సైదమ్మ, నాగమ్మ, సాగర్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల వంటా వార్పు


**నడిగూడెం, జూలై 14 (ప్రభాతవార్త)**



సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరింది. కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ పలువురు నాయకులు శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టిన వంటా వార్పులో పాల్గొన్నారు. వేతనాలను పెంచాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 10 లక్షలు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తొమ్మిది రోజులు గడిచినా సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం అన్యాయమన్నారు. ఉత్తమ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన వంటా వార్పులో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, తిరపతమ్మ, నాయకులు సోమయ్య, మల్లెల వెంకన్న, కార్మికులు నాగరాజు, వంశీ, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. జీవో 60 ప్రకారం పెంచిన వేతనాలను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## తంగడపల్లి రోడ్డును సత్వరం పూర్తి చేయాలి : కాంగ్రెస్

**చౌటుప్పల్, జూలై 14 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ నుంచి తంగడపల్లి వరకు పునరుద్దరణ చేపట్టిన రోడ్డు పనులను పూర్తి చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్లమల్ల కృష్ణారెడ్డి ఆరోపించారు. తంగడపల్లి రోడ్డు విస్తరణ పనులను సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పంచాయితీ కార్మికులు చేపట్టిన దీక్షలను సందర్శించి సంఘీభావం తెలిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు చేపట్టే ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, పెద్ద సఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు పైకి వచ్చిన ముళ్ళ కంచలను తొలగించండి

**నాగార్జునసాగర్, జూలై 14, (ప్రభాతవార్త):**

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో గల ముత్యాలమ్మ గుడి మూలమలుపు నుండి ఇందిరాగాంధీ సర్కిల్ మరకు సెక్యూరిటీ జోన్‌లో భాగంగా ఇనుప జాలిని ఏర్పాటు చేశారు. ఆ జాలి నుండి ముళ్ళ తుమ్మ చెట్లు కొమ్మలు గుడి మలుపు వరకు రోడ్డు వైపు బయటకు వచ్చి రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఇనుపజాలి నుండి ఉన్నవి మూడు అడుగులు మేరా తుమ్మచెట్టు కొమ్మలు విస్తరించి ఉన్నవి డౌన్‌పార్క్ సమాధులకి పోయే దగ్గర ఎదురుగా వచ్చే వాహనం ఓవర్ టెక్ చేస్తే పక్కకు వెళ్ళలేని పరిస్థితి, బైక్ మీద వెళ్లే వాహనదారులకు కంపచెట్టు కొమ్మలు తగిలి కళ్ళు పోయే ప్రమాదం పొంచి ఉంది. కావున మూలమలుపు వద్ద రోడ్డు పైకి వచ్చిన ముళ్ళ కంపలను నరికి వేసి వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉన్నది. తక్షణం అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కుమ్మర పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**నకిరేకల్, జూలై 14 (ప్రభాతవార్త) :**



నకిరేకల్ నియోజకవర్గంలో కుమ్మర పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి, శిక్షణ కేంద్రానికి 2ఎకరాల స్థలం కెటాయించాలని కోరుతూ శుక్రవారం నకిరేకల్ పట్టణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతి పత్రం అందజేశారు. కుమ్మర్లకు కమ్యూనిటీ హాల్ నిర్మించి, లక్ష రూపాయల స్కీంలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ కుమ్మర్ల అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు. వినతి పత్రం అందించిన వారిలో చేతరాజు వెంకటేశ్వర్లు, సిలివేరు ప్రభాకర్, తీగుళ్ళ యోహోదాసు, గంగాధర భద్రయ్య, శేషరాజు వీరస్వామి, దొమ్మాటి సైదులు, పాలవెల్లి విశాఖ, నడికుడి వెంకటేశ్వర్లు, గరిషకోటి సైదులు, ఏరుకొండ వెంకన్న, గంగాధర యోగానందం, గంగాధర గౌరయ్య, మల్లికార్జున్, పాలవెల్లి వెంకటనర్సు, సాకుంట్ల సైదులు, సాకుంట్ల జానయ్య, గంగాధర రామూర్తి, కొయాడ సత్యనారాయణ, రమేస్, సాకుంట్ల చలమయ్య తదితరులు ఉన్నారు.

## ర్యాగింగ్ అరికట్టడానికి అవగాహన సదస్సు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**




జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు శుక్రవారం అనగా 14.07.2023 దీప్తి జూనియర్ కాలేజీ, నల్లగొండలో ర్యాగింగ్ అరికట్టడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. దీప్తి జూనియర్ కాలేజీ నల్లగొండలో, నల్లగొండ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జీ బి. దీప్తి ర్యాగింగ్ పై మాట్లాడుతూ ఇతరుల పట్ల హింస విడనాడి స్నేహభావముతో ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును కోల్పోవడం సరికాదని సూచించారు. మరియు పలు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో ప్రసాద్, సిఐ నల్లగొండ టూటౌన్ సతీష్‌కుమార్ ప్రిన్సిపాల్ మరియు నరసింహారావు లెక్చరర్ పాల్గొన్నారు.

## ఆర్థిక, అరోగ్య ఇబ్బందులతో మిషన్ భగీరథ ఉద్యోగి ఆత్మహత్య

**హాలియా, (ప్రభాతవార్త). జూలై 14:**



ఒక వైపు ఆర్థిక ఇబ్బందులు, మరోక వైపు అనారోగ్యం సమస్యలు చుట్టుముట్టడంతో గత్యంతరం లేక ఒంటరి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం హాలియాలో ఆలస్యంగా వెలుగు చూసింది. గత ఏడాది తండ్రి చనిపోవడం, ఇప్పుడు తల్లి చనిపోవడంతో పిల్లలు ఇద్దరు అనాథలైనారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగం పుష్పలత హాలియాలో అద్ద ఇంట్లో నివాసం ఉంటుంది. చిన్నప్పుడే తల్లి దండ్రులు చినిపోవడంతో తిరుమలగిరి సాగర్ మండలం అల్వాల గ్రామానికి చెందిన మేనమామ సాంబయ్య ఒక్కరు పుష్పలతను నల్లగొండ పానగల్లులోని సింగం మహేశ్‌కు ఇచ్చి 8 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వీరికి ఇద్దరు సంతానం కుమార్తె నాన్విత 6, కుమారుడు సాయినాథ్4 , గత ఏడాది మహేశ్ ఆత్మహత్య చేసుకోవడంతో పుష్పలత హాలియాకు మాకాం మార్చింది.హాలియా సాయిప్రతాప్ నగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. పిల్లలను పక్కనే ఉన్న ప్రైవేట్ పాఠశాలలో చేర్పించింది. గత కొద్ది కాలంగా నల్లగొండ పానగల్లు మిషన్ భగీరథ ప్లాంట్‌లో పని చేస్తుంది. ఇటీవల పుష్పలతకు అనారోగ్యం సోకడం , ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో గత కొద్దికాలంగా మానసిక సంఘర్షణకు గురైన పుష్పలత ఈనెల 13వ తేదీన అద్దె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన పిల్లలు తలుపుకొట్టినప్పటికీ తీయకపోవడంతో ఇంటి ఓనర్‌కు సమాచారం ఇవ్వగా ఓనర్ వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కి ఉరివేసుకుంది. ఓనర్ పోలీసుల కు, మేనమామ సాంబయ్య సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు. ఏడాది క్రితం తండ్రి మృతి చెందడం, ఇప్పుడు తల్లి కూడా మృతి చెందడంతో పిల్లలు అనాథలయ్యారు. తల్లి మృతదేహాన్ని చూసి పిల్లలు రోధించడం పలువురిని కంటతడ పెట్టించింది. పుష్పలత మృతదేహానికి నల్లగొండ పానగల్లులో అంత్యక్రియలు నిర్వహించారు. తన ఆత్మహత్యకు కారకులు ఎవరూ కాదని ఆర్థిక, అరోగ్య సమస్యలతోనే ఆత్మహత్య చేసుకుంటున్నానని సుసైడ్ నోట్ రాసినట్లు ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపి మేనమామ సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మహిళా ప్రజాప్రతినిధులపై వివక్ష తగదు

*కోదాడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం దక్కడం లేదని మొదట చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతిని, ఆ తరువాత కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, మోతె ఎంపిపి ముప్పాని ఆశ, నడిగూడెం జడ్పీటీసీ బాణాల కవితలను అనేకసార్లు అవమానిం చారని, నడిగూడెం ఎంపిపి, దళిత మహిళ యాతాకుల జ్యోతిని గురువారం బిఆర్ ఎస్ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమంలో అవమాన పర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అనంతగిరి జడ్పీటీసి కొణతం ఉమ, చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతిలు తెలిపారు. శుక్రవారం ఎంపిపి యాతా కుల జ్యోతి మధుబాబును వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మహిళా ప్రజా ప్రతినిధుల పట్ల వివక్ష చూపడం అలవాటుగా మారిందని, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జరిగిన



ధర్నా కార్యక్రమంలో దళిత మహిళా ఎంపిపి యాతాకుల జ్యోతి రెండు గంటలు ముందుగా హాజరైనప్పటికీ కార్యక్రమం వద్ద ఎవరూ లేకపోవడం వలన ఎంపిపి తన కార్యాలయానికి వెళ్లి వేచి ఉన్న సందర్భంలో ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ధర్నా జరిగే ప్రాంతానికి వచ్చి ఎంపిపికి కనీస సమాచారం ఇవ్వకుండా దళిత మహిళా ఎంపిపిని ధర్నాకు ఆహ్వానించక పోవడం స్థానిక మహిళా ప్రజాప్రతినిధికి అవమానంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు కోదాడ నియోజక వర్గ పరిధిలోని అందరూ మహిళా ప్రజాప్రతినిధులకు జరిగాయని వీటిపై త్వరలో ముఖ్యమంత్రిని, మంత్రులను కలుస్తామని తెలి పారు. మున్సిపల్ పరిధిలోని చైర్‌పర్సన్‌కు, మండలాల పరిధిలో ఎంపిపిలకు జడ్పీ టీసిలకు, గ్రామ స్థాయిలో మహిళా సర్పంచ్‌లకు అడు గడుగునా అవమానం జరుగు తుందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మహిళా ప్రజా ప్రతినిధుల సత్తా చాటుతామని, మహిళా ప్రజాప్రతినిధులను మహిళలను గౌరవించకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.




## కాంట్రాక్టు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

*కోదాడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త*



పట్టణ పరిధిలోని 31వ వార్డులో మంచి నీటి పైప్‌లైన్ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అధికారుల పర్యవేక్షణలో సత్వరమే పనులు పూర్తి చేయాలని, ప్రజలు కూడా పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావా లన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిపిరిశెట్టి సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు రామినేని సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గంలో నూతన రాజకీయ శకానికి నాంది పలకాలి

*అనంతగిరి, జూలై 14 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో తరతరాలుగా కుటుంబ రాజకీయాలు, అవినీతి రాజకీయాలను రూపుమాపడానికి నూతన రాజకీయ శకానికి నాంది పల కాలని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోండ్రి యాల గ్రామంలో మన ఊరుకు మన వాడకు మన గడపకు అనే కార్య క్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంజి యాదవ్ అనంతరం గోండ్రియాల, కొత్త గూడెం గ్రామాల్లో గడప గడపకు తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలక రించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడ తూ కోదాడ నియోజకవర్గంలో నూతన రాజకీయ శకానికి నాంది పలకడానికి యువత ముందుకు రావాలన్నారు. రాబోయే రోజుల్లో కోదాడ నియోజక వర్గంలో కొత్త తరాన్ని, యువతను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్య



క్రమంలో దేశినేని రాజశేఖర్‌నాయుడు, తోట కమలాకర్, కత్తిమాల వెంకన్న, కొమెర లింగయ్య, మోహన్, ఆ ంగోతు కిషన్‌నాయక్, మొక్క రమేష్, అప్పారావు, శ్రీనివాస్ యాదవ్, చింతకుంట సతీష్, జగ్గని బాబూరావు, ముత్యాలరావు, బాపనయ్య, బుచ్చిరాములు, తిరపయ్య, రవి, కోటి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జనగణన చేపట్టాలి


*కోదాడ టౌన్, జూలై 14 ప్రభాతవార్త*



జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ఓబీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జాతీయ జనగణనలో బిసి కుల గణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్నగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, కౌన్సిలర్ కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎంపిటిసి సైదులు, సుర గాని రాంబాబుగౌడ్, సంపెట ఉపేందర్‌గౌడ్, పెరుగు సురేష్ యాదవ్, మాదగోని నరేందర్‌గౌడ్, నేరటి మల్లేష్ యాదవ్, వెంకయ్య పాల్గొన్నారు.

## విద్యాభోదనలో మెళకువలు పాటించాలి


*నడిగూడెం, జూలై 14 ప్రభాతవార్త*



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను నల్లగొండ జిల్లా సమన్వయ అధికారిణి(ఆర్‌సీవో) హెచ్. అరుణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో అడ్మి షన్లు ఏ మేరకు అయ్యాయో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు వెంటనే ప్రవేశాలు పొంది పాఠశాల వాతావరణానికి అలవాటు పడి మంచిగా చదువుకుని విద్యలో రాణించా లన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులతో చదివించి వారి సామ ర్థ్యాలను పరిశీలించారు. చదవడం, రాయడంలో సామర్థ్యాలను పెంచు కోవాలన్నారు. విద్యాభోదనలో నైపుణ్యాలను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఇంటర్, 5వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలిచ్చారు. తరగతి గదులలో ఉపాధ్యాయుల భోదనను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ వసంత, రేణుక, జూనియర్ లెక్చరర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భీమా చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*నడిగూడెం, జూలై 14 ప్రభాతవార్త*



మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రెడ్డిపల్లి రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందగా రూ. 2 లక్షలు పార్టీ భీమా చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలనా న్నరు. 60 లక్షల సైన్యంతో బిఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడు కుంటూ ఇబ్బందులు వచ్చినప్పుడు ఆదుకుంటూ వారికి అండగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్. నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు బండారు గురవయ్య, మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనపర్చిన బాలికల గురుకుల విద్యార్థినీ హర్షితారెడ్డి

*చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని గురుకుల పాఠశాలలో 2022-2023 సం.రంలో 10వ తరగతిలో రి వ్యాల్యువేషన్‌లో బొమ్మిరెడ్డి హర్షితారెడ్డికి 10 జిపిఎ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ తెలిపారు. కాగా హర్షితారెడ్డి ఉత్తమ ప్రతిభ సాధించడంతో పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని, హర్షితారెడ్డిని అభినందించారు.

## పంచాయితీ కార్మికుల వంటా వార్పు

*మునగాల, జూలై 14 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులుగా మండల పరిషత్ కార్యా లయం ఎదుట సమ్మె చేస్తున్నారు. శుక్రవారం సమ్మెలో భాగంగా కార్మికులు కార్యాలయం ముందు వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, 8 గంటల పని విధానాని ్న అమలు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, పంచాయితీ సిబ్బంది వెంకన్న, ముత్తయ్య, రాజేష్, లక్ష్మణ్, నాగేష్, రమేష్, ఉదయమ్మ, మరియమ్మ, బజారు, కౌసల్య, డి. రవి, డి. రాజు, బి. సీతారాములు, శంకర్, సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*డిండి, జూలై 14 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కేసీఆర్గారి నాయకత్వంలోని గత తొమ్మిదేండ్లలో సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మన ఊరు-మన ప్రభుత్వం-మన పథ కాలు కార్యక్రమంలో భాగంగా డిండి మండలం ఎర్రగుంటపల్లిలో రూ. 20లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగి ందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందిస్తున్న ఆసరా సాయం.. అసహాయుల జీవితాల్లో ఉషోదయమన్నారు. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. నియోజకవర్గంలో 36వెయిల మందికి పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన ప్రభుత్వ హయాంలో 70 రూపాయల పెన్షన్ ఇస్తే నేడు వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు 2016/-లను, వికలాంగులకు 3016/-లను అందిస్తున్న ప్రభుత్వం అని ఆయన తెలిపారు. .చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్న వెనకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. దేశానికే స్ఫూర్తి నిచ్చేవిధంగా డా. బీ.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల సాధనే లక్ష్యంగా ఖితెలంగాణ దళిత బంధుతో దళిత సాధికారత కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న సీఎం శ్రీ కేసీఆర్ గారు అని ఆయన అన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ అని, స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది అని ఆయన తెలిపారు. ప్రతీ గడపకు సంక్షేమన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ప్రజా పరిపాలన దార్శనికుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పేట రాదా వెంకటయ్య, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ పంచాయతీ ముట్టడి

## కట్టంగూర్‌లో గాంధీనగర్‌వాసుల ఆందోళన

*కట్టంగూర్, జూలై 14 ప్రభాతవార్త*



తమ కాలనీలో అపరిష్కృతంగావున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కట్టంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్(జంగాలకాలనీ)వాసులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి, ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున కాలనీ వాసులు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని తమ కాలనీ సమస్యలను తీర్చాలని డిమాండ్‌చేస్తూ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి పంచాయతీ ముందు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ వర్షం వస్తే తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, కాలనీలోని బజార్లన్నీ మురికిమయంగా మారాయని, తమను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, కాలనీలో మురుగుకాల్వలను, సిసి రోడ్లను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్నవారితో మాట్లాడి అక్కడినుంచి పంపించి వేశారు. ఈకార్యక్రమంలో గాంధీనగర్ వాసులు కళ్లెం నాగేశ్వరరావు, సిరిగిరి లక్ష్మయ్య, కడమంచి హుస్సేన్, వానరాశి వెంకన్న, పర్వతం మహేష్, వానరాశి అంజయ్య, కడమ ంచి లక్ష్మి, కళ్లెం జయమ్మ, కళ్లెం పార్వతమ్మ, పెద్దఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి చైర్మన్ నూక సైదులు విరాళం

*కట్టంగూర్, జూలై 14 ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవి గూడెంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి కట్టంగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నూక సైదులు తనవంతు విరాళంగా రూ. 30వేలను ఆలయ కమిటీవారికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల నిర్మాణానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అయిటి పాముల ఎంపిటిసిలు బెల్లి మహాలక్ష్మిసుధాకర్, నల్లమాద వీరమ్మ సైదులు, రామచంద్రాపురం గ్రామశాఖ అధ్యక్షులు గణేష్, రవి పాల్గొన్నారు.

## నేడు కలిమెరకు ఎమ్మెల్యే చిరుమర్తి రాక

*కట్టంగూర్, జూలై 14 ప్రభాతవార్త*

నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం మండలంలోని కలిమెర గ్రామానికి విచ్చేయనున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఏడుకొండలు వివరాలను వెల్లడిస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తొలుత గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాన చేస్తారని, అనంతరం బిసి కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన, మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరుకావాల్సిందిగా కోరారు.

## విఆర్ఎ కుటుంబానికి సర్పంచి సహాయం

*డిండి, జూలై 14 ప్రభాతవార్త*



ఈనెల 4వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిని డిండికి చెందిన విఆర్ఎ పొలం శేఖర్ కుటుంబానికి తమవంతు సహాయంగా డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న రూ. ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈమేరకు శుక్రవారం సర్పంచి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్‌ను పరామర్శించి శేఖర్ తల్లి పొలం నారమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్పంచి వెంట పార్టీ నాయకులు తండు చంద్రయ్య, ఎంపి కలీం, పోలం శ్రీను, బలుముల తిరుపతయ్య ఉన్నారు.

## వృత్తివిలువలను కాపాడే పత్రిక వార్త

*డిండి, జూలై 14 ప్రభాతవార్త*



పత్రికారంగంలో సంచనాలను మారుపేరుగా నిలిచి ప్రజల పక్షాన నిలిచిన పత్రిక వార్త దినపత్రిక అని డిండి మండల తహశీల్దార్ కుందేటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన డిండి వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవ సందర్భంగా రూపొందించిన ప్రత్యేక కథనాల సంచికను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంనాయక్, దినపత్రిక విలేఖరి కటికర్ల లింగమయ్య, విఆర్ఎలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త*



ప్రైవేటు కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాన్యమైన విద్య అందుతుందని పూర్వ విద్యార్థుల సంఘం(1978-79 బ్యాచ్) 10వ తరగతి విద్యార్థుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠ శాలలో విద్యనభ్యసించి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థు లకు శుక్రవారం పాఠశాలలో అభినందనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నగదు పారితోషికంను అందించి సత్కరించారు. ఈ సంద ర్భంగా పూర్వ మండల విద్యాధికారి ఎంఎస్.కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంస్కారపూరితమైన విద్యను ప్రతి ఒక్కరు అభ్యసించాలన్నారు. గొప్పదైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఏకాగ్రతతో కృషి చేయడంతో సాధించవచ్చున్నారు. 10వ తరగతిలో ప్రతిభ కనపర్చిన కైరంకొండ దీక్షతకు సిద్దార్థ పురస్కారం, 9వ తరగతిలో ప్రతిభ కనపర్చిన కడమంచి మానస వివేకాకు, 10వ తరగతిలో ఇంగ్లీష్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన కట్ట కల్పన, కర్నాటి గౌతమిలకు విద్యా ఎక్స్‌టెన్స్ అవార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌రావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం నిర్వహించారు. ఈ కార్యరకమంలో పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, కర్నాటి సత్యనారాయణ, కళ్లెం అంజిరెడ్డి, అంబటి ప్రమీల, చింతల కరుణాకర్‌రెడ్డి, గంగాపురం దశరథ, దొమ్మాటి యాదగిరిరెడ్డి, గట్టు రఘురాములు తదితరులున్నారు.

## కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల దీక్షలు

*బీబీనగర్, జూలై 14 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మిక జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలను శుక్రవారం సిఐటియు నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా వర్కింగ్ ఉపాధ్యక్షులు గడ్డం ఈశ్వర్‌లు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు అందించాలని డిమాండ్ చేశారు. జిఓ నెం. 51ని వెంటనే సవరించాలన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని ఎంపిడిఓ శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు పాశం బాలయ్య, మంద యాదగిరి, సిలివేరు రమేష్, గోవింద్, తిక్క యాదగిరి, బోమనోల్ల పోషయ్య, పొట్ట నర్సమ్మ, పొట్ట రవి, పబ్బతి అండాలు, బానోతు చంద్ర భాను తదితరులున్నారు.



# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి

*మాడ్గులపల్లి/వేములపల్లి, జులై 14 ప్రభాతవార్త*

సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయితీ కార్మికులు మాడ్గులపల్లి, వేముపల్లి మండల కేంద్రాల్లోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, బిల్ కలెక్టర్లు, కారోబార్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిలో సూచించిన మేరకు రూ.19వేలు వేతనం ఇవ్వాలన్నారు. జీవో 60 మేరకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ కార్మికుల పేరుతో తీసుకొచ్చిన జీవో 51ను రద్దుచేసి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయడానికి అనేక ఇబ్బందులు ఎదురైనా లెక్కచేయకుండా అన్ని పనులు చేస్తున్నా కార్మికుల న్యాయమైన సమస్యలు పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. కార్మికులకు సిపిఎం



పార్టీ, ప్రజా సంఘాలు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన శశిధర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను, రమేష్, సైదులు, పాల్వాయి రాం రెడ్డి, చలబట్ల ప్రణీత్‌రెడ్డి, వడ్డెగాని సైదులు, ఏసు, సైదులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*కొండమల్లేపల్లి, జులై 14 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికుల ధర్నా 9వ రోజులకు చేరింది. ఈకార్యక్రమంలో ఎఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత తొమ్మిది రోజులుగా నిరవధికంగా కొనసాగుతుందన్నారు. గత సమ్మెకాలపు ఒప్పందాలయినటువంటి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత హామీలను అమలు చేయాలని, ప్రతి కార్మికునికి పిఎఫ్, ఈఎస్ఐ గుర్తింపు కార్డులు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారు ఇచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మిక సమస్యలు పరిష్కరించి వారి కనీసం



వేతనాలను నెలకు రూ.28వేలు ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకటరాములు, ప్రవీణ్, గ్రామపంచాయితీ కార్మిక సంఘం అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు గుండాల వెంకటయ్య, పొట్ట లక్ష్మణ్, వస్కుల అలివేలు, ఉష, ఆంజనేయులు, శ్రీలత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, జూలై 14 ప్రభాతవార్త*



మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఉరుమడ్ల గ్రామపంచాయితీ కార్యాలయం కారోబార్‌గా పనిచేస్తున్న బి. అరుణ్‌కుమార్ భార్య ఇటీవల మృతి చెందారు. అరుణ్‌కుమార్ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎంపీడీవో బి. లాజర్, ఏపీవో పద్మ రూ. 27,116లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది, ఉపాధి హామీ అధికారులు సహాయం చేశారు. అరుణ్‌కుమార్ కూతురు ఆకాంక్ష పేరు మీద డబ్బులు పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు.

# పారిశుద్య సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలి

*చిట్యాల, జూలై 14 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ పారిశుద్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రుద్రవరం లింగస్వామి డిమాండ్ చేశారు. పారిశుద్య ఉద్యోగుల్లో 99 శాతం మాదిగలే ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వివిధ విభాగాల ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నప్పుడు పారిశుద్య సిబ్బందిని కూడా ఎందుకు పర్మినెంట్ చేయడం లేదో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ అమలు చేయాలి

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

పాత పెన్షన్ విధానం అమలు చేయాలని జరిగే సంకల్ప యాత్ర కరపత్రాన్ని ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘం టిఎస్‌సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్ అయిన తర్వాత ఆసరా పింఛన్ కంటే తక్కువైన పెన్షన్లు వస్తుందని నూతన పెన్షన్ విధానం అన్యాయానికి గురి చేస్తుందన్నారు. 200 నుండి మొదలుకొని కేవలం 2000 వరకు మాత్రమే పెన్షన్లు పొందుతున్న వారి కుటుంబాలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు హాకీమ్, మండల విద్యాధికారి శాంతయ్య, పాఠశాల జిహెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఉద్యోగ ఉపా ధ్యాయులు వీరన్న, వెంకన్న, జానయ్య, యాదగిరి, రవిందర్, లక్ష్మి నర్సయ్య, వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, ఎల్లయ్య, భాస్కర్, ఉపేంద్ర, రాజేశ్వరి, మంగతాయమ్మ, అన్నపూర్ణ, సత్యనారాయణ, గోపి, నజ్మ, నీరజ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ బిజెపి దళిత మోర్చ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మొట్టమొదటి సిఎం దళితున్ని చేస్తానని చెప్పి మాట తప్పారని అన్నారు. హామీలు ఇచ్చి మర్చిపోయే ముఖ్యమంత్రిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు దంతాలపల్లి సోమయ్య, అంజయ్య, జిల్లా నాయకులు దీనదయాళ్, మండల అధ్యక్షులు వేల్పుల బంగారాజు, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కొండ సోమయ్య, సోమిరెడ్డి, మూల వీరన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

# వడ్త్య దేవేందర్ నాయక్‌ని అభినందించిన జేత్యాతండా యువకులు


*కొండమల్లేపల్లి, జులై 14 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండలం జేత్యాతండా గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం దేవరకొండ పట్టణంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనేక సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల మనసులను చూరగొంటు యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నందున దేవేందర్‌నాయక్‌ని ఈసందర్భంగా అభినందించారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదిగి అట్టడుగు వర్గాల ప్రజలకు తన సేవలను అందించాలని కోరారు. ఈరాజకీయ చైతన్య యాత్రలో జెత్యాతండా దేవేందర్ నాయక్‌తో కలిసి పనిచేస్తుందని వారి తెలియజేశారు. అనంతరం దేవేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిని యువకులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కెసిఆర్ సారథ్యంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న బిఆర్ఎస్ పాలనను యువకులంతా మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా తన సేవలను గుర్తించి వాటిని ప్రజలకు అందజేస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బాలు, రమేష్, శివ, గణేష్; వెంకటేశ్, హరికృష్ణ, రాము, గిరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*జాజిరెడ్డిగూడెం 14 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. శుక్రవారం అర్వ పల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు పాసులు అందించిన మార్కెట్ ఛైర్మెన్

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వంద మంది నిరుపేద విద్యార్థులకు వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ తన సొంత ఖర్చులతో బస్సు పాసులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, విలేజ్ బస్సు ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి చేరిక

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జులై 14, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధపార్టీల నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామపంచాయితీ రాయపురం గ్రామానికి చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీల నాయకులు బొజ్జ అరవింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే మార్గదర్శనీయమని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని మల్లి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో జోజప్ప మేరీ సెల్లా వార్డు సభ్యులు, పసల ప్రేమ్‌సాగర్ మాజీ ఉపసర్పంచ్, మాదాసు లూర్ధు కొండయ్య, సబేస్టైన్, పసల జోజప్ప, ప్రకాష్, మాదాసు బాల కుమార్, పసల విజయ్, ఇన్నయ్య, పసల సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

నూతనకల్ 14 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని బిజెపి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నారని గ్రామాల వీధులను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుంటే పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత చూపడం తగదని ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి చికిత్సకు ఆర్థిక సహాయం చేసిన 2002-2003 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు

నకిరేకల్, జూలై 14 ప్రభాతవార్త :



తుంగతుర్తి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన కటకం ప్రభాకర్, కూతురు శృతి, భార్య నర్మదతో కలిసి గత నెల 14న సూర్యపేట వెళ్ళికి తిరిగి గ్రామానికి వస్తుండగా ప్రమాదవశాత్తు వారి ద్విచక్రవాహనం బర్రెకు ఢీకొనడంతో బైక్ మీద నుంచి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో ప్రభాకర్‌కు స్వల్పగాయాలు కాగా కుతురు శృతికి కాలు విరగింది. భార్య నర్మద తలకు తీవ్రగాయాలై రక్తం గడ్డకట్టింది. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి, అనంతరం నల్లగొండలోని ఐకాన్ ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం కోమాలో ఉన్న నర్మదకు ఆసుపత్రి ఖర్చు రూ.25లక్షలు వరకు అయ్యిందని కుటుంబీకులు తెలిపారు. ఆర్థిక సహాయం అందించేందుకు స్పందించిన 2002-03 గౌతమి హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు అందరు కలిసి తమ స్నేహితురాలు నర్మద కుటుంబీకులు భర్తకు ప్రభాకర్, తల్లి రాంపల్లి లలితమ్మకు రూ.54వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తలారి రాము, తలారి శివ, బీరవోలు ప్రవీణ్‌రెడ్డి, నక్క సురేందర్, అక్కనపల్లి జానయ్య, కదిరె సైదులు, కూరపల్లి రవి, తలారి వెంకన్న, షేక్ గౌస్, ఉప్పాల సతీష్, బీరవోలి వెంకట్‌రెడ్డి, ఆవుల కృష్ణయ్య, రాచకొండ నగేష్, తలారి నగేష్, తలారి లోకేష్, వీ. దుర్గ ప్రసాద్ సంధ్య, చైతన్య పద్మ, కీర్తనలు ఉన్నారు.

# వివాదాస్పద బిల్లుతో ప్రజలను గందరగోళంకు గురి చేస్తున్న మోడి

నకిరేకల్, జూలై 14 ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్రమోడి పార్లమెంట్ వ్యవస్థలో వివాదాస్పదమైన బిల్లును ప్రవేశపెట్టి ప్రజలను గందరగోళంకు గురి చేసి దేశ ఐక్యతకు వివాదం కల్పిస్తున్నాడని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నకిరేకల్‌లోని గుడిపాటి ఫంక్షన్‌హాల్‌లో సిపిఎం నియోజకవర్గ రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం పార్టీ జిల్లా కమిటి సభ్యురాలు, క్లాసుల ప్రిన్సిపాల్ కందాల ప్రమీళ జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాన్ని తీసుకు రావాలని చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు రాచొకండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, లుర్థు మారయ్య, చలకాని మల్లయ్య తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలి

శాలిగౌరారం 14 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి దళిత కుటుంబాలకు దళిత బంధు, డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జెమ్ము రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఆశలు, ఆశయాలకు తూట్లు పొడుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంని నడిపిస్తున్న బిఆర్ఎస్ పార్టీ దళిత కులాల అభివృద్ధిని అంకెల్లో చూపిస్తూ ఉండడానికి పెంకుటిల్లును సైతం ఇవ్వడం లేదన్నారు. దళిత బంధు పేరు పేపర్‌లో ఉంటుంది కాని పేద దళితుల జీవితంలో వెలుగులు నింపడం లేదాన్నారు. అబద్దపు హామీలతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం దళితులను ఆశల పల్లకిపై తిప్పుతుందే తప్ప దళిత సమాజానికి చేసింది శూన్యం అన్నారు. దళితుల ఓట్లు కొల్లగొట్టేందుకే చూస్తున్నారే తప్ప ఆదర్శాలను అనువంతైన సాక్షాత్కరించడంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కనీసం ఆలోచించడం లేదన్నారు.






# ఉచిత విద్యుత్ మొదలు పెట్టిందే కాంగ్రెస్

## చిరుమర్తి ఎమ్మెల్యే పదవిని అమ్ముకున్నారు - దైద రవీందర్

నార్కట్‌పల్లి, జులై 14 ప్రభాతవార్త



రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసిందే కాంగ్రెస్ పార్టీ అటువంటి పార్టీని పలుచన చేయడానికి అధికార పార్టీ విపక్షాలపై ధ్వజమెత్తడం మానుకోవాలని నకిరేకల్ నియెజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దైద రవీందర్ అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్ట గుర్తు మీద గెలిచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం మద వచ్చిన ఎమ్మెల్యే పదవిని బిఆర్ఎస్ పార్టీకి అమ్ముకున్న చిరుమర్తికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని విమర్శించే వైనం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అనే ప్రకటనలో వాస్తవం లేదని ఆయన అమెరికాలో అన్న మాటలను వక్రీకరించి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ 3 గంటల విద్యుత్ మాత్రమే ఇస్తుందని అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రతిపక్షాలపై దాడికి పాల్పడుతున్న అధికార పార్టీ తీరును ఆయన తవ్రంగా ఖండించారు. ప్రభుత్వం చెబుతున్న అబద్ధాలని నిరూపించడానికి భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిసబ్‌స్టేషన్‌కు వెళ్ళి లాగ్‌బుక్ పరిశీలించి 10 నుండి 11 గంటలకు మించి ఉచిత విద్యుత్ ఇవ్వలేదని నిరూపించగానే లాగ్‌బుక్‌లను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిన ప్రభుత్వం తీరుపై చిరుమర్తి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వం ఏ విధంగా మోసం చేస్తుందో దీనితో తేటతెల్లమైందని ఆయన అన్నారు. ఉచిత విద్యుత్, ఒకే విడతలో రుణమాఫీ, జలయజ్ఞంతో ప్రాజెక్టులు మెదలు పెట్టింది, సబ్సిడీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, రైతే రాజని నమ్మిన నిజమైన పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. కోమటిరెడ్డి సవాల్‌కు కేటీఆర్ సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. మీకు దమ్ముంటే ఏ సబ్‌స్టేషన్‌కైనా రైతులతో వెళదాం, ఎన్ని గంటలో విద్యుత్ సరఫరా చేస్తున్నారో చూద్దామా అన్ని చిరుమర్తిని సవాల్ చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మద్దతుదారులకే పథకాలు

నార్కట్‌పల్లి, జులై 14 ప్రభాతవార్త



పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలని ఇంటి నిర్మాణానికి ఖర్చులకింద 3 లక్షల రూపాయలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'గృహలక్ష్మి' పథకంలో గ్రామ సర్పంచ్‌లను సంప్రదించకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులను సంప్రదించి అనుకూలమైన వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను తెప్పించి వారికి మాత్రమే పథకాన్ని అమలు చేస్తున్నారని మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ సర్పంచ్ నూకల శంకర్ , అమ్మన బోలు ఎంపిటిసి కొంపల్లి సైదులు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో లబ్దిదారులను ఎంపిక చేయడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లకు, ప్రజాప్రతినిధులకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన పేద వారికి కాకుండా పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే పథకాన్ని అమలు చేసి ఓటుబ్యాంకు రాజకీయం చేస్తున్నారని అన్నారు. గ్రామ సభలోనే లబ్దిదారులను ఎంపిక చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బతుత్ల ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించొద్దు

### ట్రైనీ ఐపిఎస్ శేషాద్రిని రెడ్డి, ఎస్ఐ వీరబాబు

**కొండమల్లేపల్లి, జులై 14 ప్రభాతవార్త :** గ్రామంలో చేపట్టేటటువంటి గ్రామ అభివృద్ధి పనులను ప్రజలు అడ్డుకోవద్దని ట్రైనీ ఐపిఎస్ అధికారిణి శేషాద్రిని రెడ్డి, ఎస్ఐ వీరబాబులు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి అయిదు లక్షలు, జడ్‌పిటిసి నిధుల నుంచి అయిదు లక్షలు మొత్తం పది లక్షలతో నూతనంగా చేపట్టబోయేటటువంటి మురికి కాల్వ నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్లాల్ నాయక్‌లు చేపడుతుండగా గ్రామానికి చెందిన కొందరు పనులను అడ్డుకోవడంతో సర్పంచ్ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అధికారులు సంఘటన స్థలానికి వచ్చి ప్రజలకు నచ్చుజెప్పి మురుగు కాల్వ పనులు జరిగేలా సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్నటువంటి పనులకు ప్రజలు ఎవరూ కూడా ఆటంకం కలిగొంచద్దని అన్నారు. అనంతరం సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్లా మాట్లాడుతూ గౌరికుంట తండా గ్రామంలో గత 15 సంవత్సరాలుగా డ్రైనేజీ లేకపోవడంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నామని, గతంలో ప్రభుత్వాలు మారిన గ్రామాన్ని ఎవరు పట్టించుకోలేదని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్ ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి సహకరిస్తూ గ్రామాభివృద్ధికి చాలా నిధులు మంజూరు చేశారని ఎంఎల్ఏ రవీంద్ర కుమార్ మంజూరు చేసిన నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఒకరిద్దరు సమస్యలు సృష్టిస్తే గ్రామాభివృద్ధి ఆగదని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్ ఎఈ ధర్మేందర్, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, సర్వేర్ స్వప్న, కార్యదర్శి గిరిజ, సైట్ ఇంజినీర్ రైమల్, విఆర్ఎలు పేర్ల రవి, రామకృష్ణ, ఉపసర్పంచ్ రమావత్ మల్లేశ్వరి కృష్ణ, వార్డు సభ్యులు రమావత్ శివ, అనిత, వినోద్, కిషన్, బద్య, రాములు, శక్రు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**సూర్యాపేట, జనవరి 14 ప్రభాతవార్త :** వైద్యాధికారులు సమన్వయంతో కలసి పని చేయాలి. అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌జిల్లాలో ఈ నెల 20 నుండి చేపట్టే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, పాఠశాలలు అలాగే కళాశాలలో 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలని సూచించారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం సంవత్సరంలో రెండు విడతల్లో చేపట్టడం జరుగుతుందని ఈ పథకం 2016 నుండి అమలు లోకి వచ్చిందని తెలిపారు. ముఖ్యానంగా జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో తప్పక అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని అనుబంధ శాఖల అధికారులు, వైద్యాధికారులు సమన్వయంతో కలిసి పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే 5 సంవత్సరాల పిల్లలకు వివిధ కారణాలతో టీకాలు వేయించని పిల్లలకు ఇంద్రధనస్సు కార్యక్రమంలో అట్టి పిల్లలను గుర్తించి టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం నిలిపురుగుల నివారణ స్టికర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఆఫీ ట్బు. హర్షవర్ధన్, డిప్యూటీ ఆఫీ ట్బు. నిరంజన్ రెడ్డి, ఆతినీ ట్బు. వెంకటరమణ, పి.ఓ ట్బు. సాహితీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే తెలంగాణ పోలీస్ లక్ష్యం



### బాదితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు : రాచకొండ సిపి డిఎస్.చౌహాన్

**చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త :** రాచకొండ కమిషరేట్‌లో ప్రజలు-పోలీసు అన్న స్నేహభావాన్ని మరింత పెంచుతూ సామన్యులకు పోలీసుల సేవలు అందించేలా నిరంతరం కృషి చేయడం జరుగుతుందని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి డిఎస్.చౌహాన్ అన్నారు. పోలీస్ స్టేషన్లల్లో సామాన్యులకు అందుతున్న సేవలను పరిశీలించేందుకు శుక్రవారం చౌటుప్పల్, రామన్నపేట పోలీస్ స్టేషన్లను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. స్టేషనల్‌లోని సెల్‌ను పరిశీలించారు. కంప్యూటర్ విభాగాలను సందర్శించి కేసుల నమోదు తదితరాలను పరిశీలించారు. కానిస్టేబుల్స్, పోలీసు అధికారులకుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్తాలడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేలా గత 9 ఏళ్లుగా ప్రెండ్లీ పోలీస్ వ్యవస్థ సాగుతుందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై పనిచేయడం జరుగుతుందన్నారు. బాదితులు ఎవ్వరైనా ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసుకునే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్టేషన్‌కు వచ్చిన ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత పారదర్శకంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని చేతిలో తీసుకునే హక్కు ఎవ్వరికి లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతన్న భావన ప్రజల్లో కలిగించేలా పోలీసు అ ది. కా ం ు ల ు వ్యవహారించాలన్నారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల కమిషనరేట్‌లో వివిధ రకాల నేరాల శాతం గణనీయంగా తగ్గాయన్నారు. నేరాల ధర్యాప్తులో సివిల్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. సరైన నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వారి ఫిర్యాదుల పట్ల సర్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా రాలేని బాదితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూం 8712662111కు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జోన్ డిసిపి ఎం.రాజేష్ చంద్ర, ట్రైనీ ఐపిఎస్ శివం ఉపాధ్యాయ, చౌటుప్పల్ ఎసిపి మొగులయ్య, ఇన్స్‌పెక్టర్లు మోతీరాం, దేవేందర్, ఎస్ఐలు, ఎఎస్ఐలు తదితరులున్నారు.



# పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించాలి : రాచకొండ కమీషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్



**రామన్నపేట, జూలై14 ప్రభాతవార్త :** పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని రాచకొండ కమీషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్అన్నారు. శుక్రవారం స్థానిక రామన్నపేట పోలీస్ స్టెషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. 9 స ంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్రభాగాన నిలిచిందన్నారు. స్టేషనుకు వచ్చే ఇరు వర్గాల ఫిర్యాదులను ఇరువురి వాదనలను విన్న తరువాత పారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే హక్కు ఎవరికి లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచి ంచారు. యాదాద్రి డిసిపి ఎం.రాజేష్ చంద్ర, ట్రైనీ ఐపిఎస్ శివం ఉపాధ్యాయ, చౌటుప్పల్ ఎసిపి వై మొగులయ్య, రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతా మోతీరామ్, ఎస్సై ఎం.లక్ష్మయ్య, వివిధ స్టేషన్‌లలో సిఐలు, సర్కిల్ స్థాయి ఎస్సైలు, ఏఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**గుర్రంపోడ్, జులై 14, ప్రభాతవార్త :** మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడ్ మండలం, జూనూతల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మారుపాక మేసుబు, బొమ్ము యాదయ్య, మారెపాక పెద్ద ఈదయ్య, అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ వెళ్ళి వారిని పరామర్శించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం విద్యార్థిని, విద్యార్థులకు సరిగా అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బి.శ్రీరాములు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ. లక్ష సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, సర్పంచ్ బాల్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి దోటి చంద్రమౌళి, సర్పంచ్‌లు చాడ చక్రవర్తి, జక్కల బాస్కర్, కేసాని యాదగిరిరెడ్డి, సల్వాది గణేష్, పోలే రామచంద్రం, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, మాజి ఎంపిటిసి కేసాని వెంకట్‌రెడ్డి, రొంటి మల్లయ్య, మండల సీనియర్‌నాయకులు తరి వెంకటయ్య, భాషాపాక యాదయ్య, కమల రాములు, వలిశెట్టి మధు కార్యదర్శి పోలే చక్రవర్తి, యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వీరాజ్, రైతు సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల కుమారరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మారపాక నరేందర్, పుట్టపాక శంకర్, మేడి లింగయ్య, మారపాక వెంకటయ్య, ఉప సర్పంచ్ కూర శ్రీను, కున్‌రెడ్డి శంకర్‌రెడ్డి, సందీప్, బొల్లం యాదయ్య, బొల్లం కృష్ణ, పుట్టపాక వెంకట్, దండు యాదయ్య, కుందారపు యాదగిర, సేతారాళి యాదగిరి, ఊట్కూరి లక్ష్మారెడ్డి, ముద్దం రమేష్, మారకపాక లింగయ్య, కుంభం గోవర్ధన్, బొల్లం మల్లయ్య, గొడుగు వెంకటయ్య, మారపాక చంద్రయ్య, పులమని సైదులు, శంకర్, కరుణాకర్, జిల్లా కృష్ణ, పామనగండ్ల వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు అన్నదాతలపై అసూయ

- రేవంత్‌రెడ్డి ఆరోపణలు ఎవరు నమ్మరు
- కోమటిరెడ్డి వెంకటరెడ్డి నెంబర్ వన్ ఆవారా
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయం సర్వనాశనం
- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండటౌన్ జూలై 14 ప్రభాతవార్త : కాంగ్రెస్ నాయకులు అన్నదాతలపై అసూయతోనే ఉచిత విద్యుత్‌పై అనవసర రాద్ధాంతం సృష్టిస్తుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉచిత విద్యుత్‌తో కెసిఆర్ ప్రభుత్వానికి సంక్రమిస్తున్న మంచి పేరును జీర్ణించుకోలేక కాంగ్రెస్ అధ్యక్షునితోపాటు ఇతర నేతలు రైతులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్, కోమటిరెడ్డిలాంటి నాయకులకు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని ఏద్దేవా చేశారు. నల్లగొండలోని ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లబోతు భాస్కర్‌తో కలిసి మాట్లాడారు. బషీర్‌బాగ్ కాల్పులకు కెసిఆర్ కారణం అంటున్న రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వక వ్యాఖ్యలు దేనికి నిదర్శనమని ప్రశ్నిస్తూ అసలు అపుడు రేవంత్‌రెడ్డి ఎక్కడ ఉన్నాడో గుర్తు చేసుకోవాలని సూచించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపణలు ఎవరు నమ్మరని, కాంగ్రెస్ ఎప్పుడు రైతులకు వ్యతిరేకం కాదని స్పష్టంచేశారు.



తెలంగాణలో ఎప్పుడైనా, ఎక్కడైనా పంట పొలాలు ఎండిపోయినట్లు నీకు సమాచారం ఉందా చెప్పు రేవంత్ అంటూ ధ్వజమెత్తారు. గడిచిన తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పాలనలో సమస్యలు లేని కరెంటు సరఫరా అందుతుందని తద్వారా తెలంగాణ సస్యశ్యామలం అయిందని గుర్తు చేశారు. కరెంటు కోనుగోళ్లలో కుంభకోణం జరుగుతుందని ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని చెప్పారు. వాస్తవానికి ప్రైవేట్ సంస్థల నుంచి కరెంట్ కొనుగోలు చేయడమే లేదని, ప్రభుత్వ సంస్థల నుంచి కరెంట్ కొనుగోలు చేస్తున్న విషయం గమనించి మాట్లాడాలని హితవు పలికారు. వ్యవసాయం అంటే కోమటిరెడ్డికి తెలియదని తెలంగాణ విజయాలు ప్రతిపక్షాలకు కనబటం లేదని దుయ్యబట్టారు. పొద్దున లేచింది మొదలు ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ పని అయిందని, ప్రజలు సంతోషంగా ఉంటే కాంగ్రెస్‌కు కడుపు మంట లేస్తుందని విమర్శించారు. బిహెచ్ఈఎల్ ద్వారానే యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేస్తూ బిహెచ్ఈఎల్‌ని బతికించారని సిఎం కెసిఆర్ గొప్ప మేధావి అని కొనియాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయం సర్వనాశనం అవుతుందని వ్యాఖ్యానించారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు



కట్టంగూర్, జూలై 14 ప్రభాతవార్త : తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన ముదిరాజ్ కులస్తులు దాదాపు 50కుటుంబాల వారు స్థానిక సర్పంచి, బిఆర్ఎస్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ కండువాను కప్పి సాదారంగా ఆహ్వానించారు. తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందంటే అందకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమపథకాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ ప్రధానకార్యదర్శి, పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఉపసర్పంచి చెరుకు నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు గుండాల శ్రీను, నాయకులు బండారు విజయ్‌కుమార్, బండారు గణేష్ పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో బొంధు సైదులు, కాడబోయిన జానయ్య, కాడబోయిన శంకరయ్య, కొరివి సత్తయ్య, కొరివి సాలయ్య, కొరివి లింగస్వామి, బొందు రాజు, కాడింగు వెంకన్న, కాడబోయిన సంపత్, యాదయ్య, మారయ్య, నాగరాజు, లింగస్వామి ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో అన్యాయాన్ని సహించలేక పార్టీకి రాజీనామా చేశా



రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మెన్ మందుల సామేలు

తుంగతుర్తి 14 ప్రభాతవార్త : టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి తాను కెసిఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తనకు తగిన గుర్తింపు లభించకపోవడంతో పార్టీకి రాజీనామా చేశానని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో తన జన్మదినం పురస్కరించుకోని ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 2001 నుండి పార్టీ ఉనికి లేకున్నా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాను ప్రధాన పాత్ర పోషించి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని అన్నారు. నియోజకవర్గ టికెట్ ఆశించిన తనకు రెండుసార్లు కెసిఆర్ మొండి చేయి చూపాడని అన్నారు. నియోజకవర్గానికి చెందిన తనను కాదని వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం ఏంటని అన్నారు. దీంతో మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేశానని అన్నారు. నియోజకవర్గ ప్రాంతానికి చెందిన నన్ను కాదని వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తికి కిషోర్‌కు టికెట్ ఇవ్వడం తనకు అన్యాయం చేయడమే అన్నారు. కెటిఆర్ కవితలు తనకన్న జూనియర్లని తాను 2001 నుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేశానని అన్నారు. 2006 సంవత్సరంలో కెటిఆర్, కవితలు పార్టీలోకి వచ్చారని అన్నారు. 2014 ఎన్నికల్లో తనకు ఎమ్మెల్సీ సీట్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ఉద్యమకారులను విస్మరించి ఉద్యమ ద్రోహులకు పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో మాలల కన్న మాదిగలు ఎక్కువగా ఉన్న మాల సామాజిక వర్గానికి చెందిన కిషోర్‌కు టికెట్ ఇవ్వడం మాదిగలను అవమానపరచడమేనని అన్నారు. నియోజకవ్గంలో అబివృద్ధి ఏ మాత్రం లేదని రోడ్లు ఆధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కట్టించిన డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేయలేదని అన్నారు. తాను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రజలు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో ఇసుక మాఫీయాతో పాటు ప్రశ్నించే వారిపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అంతకుముందు మెయిన్ రోడ్డుపై వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, భిక్షం, శ్రీనివాస్ నాయక్‌తో పాటు వివిధ మండలాల మందుల సామెల్ అభిమానులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలు కాపాడాలి

మద్యం తాగి వాహనాలు నడపరాదు .. అడీషనల్ ఎస్పి కె.ఆర్.కె.ప్రసాద్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణదాతలు కావాలని అడీషనల్ ఎస్పి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పట్టణంలోని డ్రైవర్లకు సిపిఆర్ మరియు రోడ్డు భద్రత నియమాలు ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అడీషనల్ ఎస్పి మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాహనదారులు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి 108 అంబులెన్స్‌కి గాని డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని, సకాలంలో దగ్గరలోని హాస్పిటల్‌కి తరలించి ప్రాణాలను కాపాడాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్సగా ప్రతి వాహన చోదకులు సిపిఆర్ పైన అవగాహన ఉండాలని అన్నారు. జిల్లా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సిపిఆర్ పైన మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా ద్వారా అవగాహన పెంచుకొని కనీసం 10 మందికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి వాహన చోదకులు వాహనాలు నడిపే క్రమంలో రోడ్డు భద్రత పైన అవగాహన ఉండాలని, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పని సరి కలిగి ఉండాలని సూచించారు. ఓవర్ స్పీడ్, హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేయరాదని, ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం తప్పు అని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ శ్రీను, టి.టి.ఐ ఇంచార్జి ఆర్.ఐ సంతోష్, ఏఎస్ఐ జహంగీర్, హెడ్‌కానిస్టేబుల్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

-బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి
-కలెక్టర్ పమేలా సత్పతి



భువనగిరి, ప్రభాతవార్త : బాలింతలు, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం బండసోమారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన శుక్రవారం సభలో ఆమె పాల్గొని బాలింతలు, గర్భిణీ స్త్రీలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. బాలింతలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభలు నిర్వహిస్తున్నామని, తల్లి బిడ్డల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని రకాల జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు, పప్పు దినుసులు, పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని, మీరు మంచిగా ఆరోగ్యంగా ఉంటేనే మీ కుటుంబం కూడా క్షేమంగా ఉంటుందని అన్నారు. సాధారణ ప్రసవాల వలన పూర్తి ఆరోగ్యంగా ఉండవచ్చునని, తద్వారా తాను ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పిల్లలను మంచిగా సంరక్షించుకోవచ్చునని, సాధారణ డెలివరీలకు ప్రయత్నం చేయాలని, తద్వారా పుట్టిన శిశువుకు ముర్రుపాలు ఇచ్చేందుకు వీలు కలుగుతుందని, మంచి ఆరోగ్య వ్యవస్థ ఏర్పడుతుందని, అలాగే తల్లులు కూడా త్వరలోనే పనులు చేసుకోవచ్చునని అన్నారు. మంచి ఆహారపు అలలవాట్లను తెలుసుకుని పాటించాలని, వ్యాయామాలు, నడక పాటించాలని, గర్భిణీలు మొదలుకొని బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు ఐరన్, కాల్షియం ట్యాబ్లెట్‌లను వేసుకోవడం వలన బిడ్డకు రక్తహీనత రాకుండా కాపాడబడుతుందని, ఆల్బెండజోల్‌లు మాత్రమే వాడడం వలన నులిపురుగుల నివారణ జరిగి పోషకాహార లోపం నివారించబడుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, కేసిఆర్ కిట్లను వినియోగించుకోవాలని తెలిపారు. మన ఆరోగ్యానికి ఆహారంతో పాటు పరిసర శుభ్రత, చేతులు శుభ్రత ముఖ్యమైవని, ఏఎన్‌జీ రిజిస్ట్రేషన్ వలన ప్రతి గర్భిణీ తన గర్భివతి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం సభలో గ్రామ సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు, సీడీపీవో స్వరాజ్యం, సూపర్‌వైజర్‌లు వైదేహీ, ఊర్మిళ, అంగన్‌వాడీ టీచర్, బాలింతలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిసిలకు 60శాతం ఎమ్మెల్యే స్థానాల్లో అవకాశం కల్పించాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ బిసిలకు 60శాతం ఎమ్మెల్యే స్థానాల్లో టిక్కెట్లు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఎన్ఎస్పి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ అసెంబ్లీలో బిసిల అత్మగౌరవం పెంచేలా ఈనెల 15న ఎల్బినగర్ కెబిఆర్ కన్వెన్షన్లో బిసిల రాజకీయ ప్లీనరీని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్లీనరీలో 16అంశాలు ప్రవేశపెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,



నాగేశ్వర్రావు, జయమ్మ, జానపాటి రవి, ఊరిబండి శ్రీనివాస్యాదవ్, సుధాకర్, పోలగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -9వ రోజు పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

మిర్యాలగూడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు , బిల్కలెక్టర్లు, కరోబార్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 9వ రోజు గ్రామపంచాయతీ సిబ్బంది అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్యముదిరాజ్లు మాట్లాడుతూ పిఆర్సిలో సూచించిన మేరకు కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిఓ 60 మేరకు కనీస వేతనం అమలుపర్చడంతో పాటు, మల్టీపర్పస్ కార్మికుల పేరుతో తీసుకొచ్చిన జిఓ 51ను రద్దు చేయాలని కోరారు. కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయడంతో పాటు 10లక్షల ఇన్సూరెన్స్ అమలు



అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఏసయ్య, బుచ్చయ్య, సైదులు, అనూక్, ద్దైద నాగయ్య, బిక్షం, సైదులు, సైదమ్మ, మట్టయ్య, ద్దైద వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇండ్లలో చోరీ..పది తులాల బంగారం

### -మూడున్నర లక్షల నగదు అపహరణ

మిర్యాలగూడ క్రైం, జూలై 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణ సమీపంలోని వైదేహి వెంచర్లో గురువారం రాత్రి రెండు ఇండ్లలో దొంగలు పడి పది తులాల బంగారం, మూడున్నర లక్షల నగదు ఎతుకెళ్లారు. రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్పల్లి-అద్దంకి రహదారిని అనుకొని ఉన్న వైదేహి టౌన్షిప్గేటెడ్ కమ్యూనిటీ కాలనీలో ముసుగులు, గ్లౌస్లు ధరించిన వ్యక్తులు ప్రవేశించి చిలక వెంకట్రెడ్డి ఇంట్లో చొరబడి 10 తులాల బంగారం, 3లక్షల నగదు ఎత్తుకెళ్లడంతో పాటు పక్కనే ఉన్న న్యాయవాది శ్రీనివాస్రెడ్డి ఇంట్లో ప్రవేశించి 40వేల నగదు దొంగిలించారు. నల్లగొండ నుండి క్లూస్ టీమ్



బృందం అధారాలు సేకరించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:

సూర్యాపేట, జనవరి 14ప్రభాతవార్త:

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హర్షవర్ధన్సూర్యాపేట లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరంమొత్తం 106 మంది చిన్నారులకు వైద్య పరీక్షలుఅపోలో మెడికల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు చిన్న పిల్లలకు నిర్వహించిన ఉచిత గుండె శిబిరానికి విశేష స్పందన లభించింది.. జిల్లా నలమూలల నుండి గుండె వ్యాధితో బాధపడుతున్న పిల్లలను తల్లిదండ్రులు తీసుకొని వచ్చి వైద్య పరీక్షలు చేయించారు ఇందులో భాగంగా మొత్తం 106 మంది చిన్నారులకు అపోలో హాస్పటల్ పీడియాట్రిక్ కార్డియో థొరాసిక్ డాక్టర్ సునిల్ కుమార్ స్వైన్, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్ గుప్తా, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష, సింధు పరీక్షలు చేశారు. ఈ మేరకు 33 మందికి ఆపరేషన్ అవసరమని , అతి త్వరలో ఉచిత ఆపరేషన్లు నిర్వహించబడతాయని వైద్యులు తెలిపారు. ఈ మేరకు వైద్య శిబిరాన్ని డి.ఎం.హెచ్.ఓ హర్షవర్ధన్ సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్




మురళి ధర్ రెడ్డి పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి వెంకటరమణ , ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , డాక్టర్ చంద్రశేఖర్ , డాక్టర్ సాహితీ , చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సంధ్య , ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు , మార్కెటింగ్ మేనేజర్ ఏవి రమణ , ఎగ్జిక్యూటివ్ అభిషేక్, రామకృష్ణ రాఘవేంద్ర మధు పాల్గొన్నారు.

## సర్పంచ్లకు వినతిపత్రాలు అందజేసిన పంచాయితీ కార్మికులు

మర్రిగూడ, జూలై 14 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. శుక్రవారం కార్మికులు గ్రామ సర్పంచ్లు, కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, ఖుదాభక్షుపల్లి సర్పంచ్ సుధాకర్ నాయక్లకు గ్రామపంచాయితీ కార్మికులు వినతిపత్రాలను అందజేశారు. రాష్ట్రంలో ఉన్న 50 వేల మంది ఉద్యోగ కార్మికులకు వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు, సాధారణ భీమా రూ. 5 లక్షలు పోస్టాఫీస్లో ప్రభుత్వం జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, పోలేపల్లి రాములు, మంజుల, అమ్రాబాద్ సునీత, నక్క నరసింహ, మైలారం నరసింహ, ఊరిపక్క భిక్షమయ్య, ఏపూరి ముత్తయ్య, ఐతపాక పద్మ, కలకొండ సుజాత, ఏరుకొండ లచ్చయ్య, రెడ్ల ఈశ్వరమ్మ, ఎడ్ల రమణ, ఎడ్ల నరసింహ, శీర్షాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## నేడు మిర్యాలగూడకు మంత్రి జగదీష్రెడ్డి రాక

మిర్యాలగూడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త





మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్యార్డుకు ఈనెల 15న రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్రెడ్డి రానున్నారు. మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్గా బైరం బుచ్చయ్య(సంపత్), వైస్చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డిలతో పాటు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని మండలంలోని అవంతీపురంలో జరపుతలపెట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొనున్నారు.

### -మార్కెట్ కమిటి చైర్మన్గా బుచ్చయ్య(సంపత్), వైస్చైర్మన్ వీరకోటిరెడ్డి

మిర్యాలగూడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్యార్డుకు ఈనెల 15న రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్రెడ్డి రానున్నారు. మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్గా బైరం బుచ్చయ్య(సంపత్), వైస్చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డిలతో పాటు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని మండలంలోని అవంతీపురంలో జరపుతలపెట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొనున్నారు.

## ఎంఆర్పిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ క్రైం, జూలై 14 ప్రభాతవార్త



మాదిగల ఐక్యతకు ఎంఆర్పిఎస్ నాయకులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజి సైదులుమాదిగ అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో నూతనంగా మిర్యాలగూడ మండల కమిటిని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఇంధ్రపల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా పరంగి రంజిత్, ఉపాధ్యక్షులుగా నూకపంగ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా తక్కెళ్ల శ్రీను, కొండేటి చంద్రయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా చిలుముల పరమేష్, కార్యదర్శులుగా రామాంజి పెద్ద సైదులు, కూరపాటి నరేష్, చింతల సైదులు, కలకొండ చంద్రమౌళి, జిల్లా శ్రీను, అదిముల నరేష్లను ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీను అదేశాలతో నూతన కమిటికి నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకపంగ కాశయ్య, బొజ్జ అనూక్, సైదులు, లక్ష్మణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

ఆలేరు, జూలై 14, ప్రభాతవార్త: ఆలేరు మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా పెరిగిపోయిన శునకాల నివారణ చేపట్టాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బీజేపీ కౌన్సిలర్ సంగు భూపతి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్, పశువైద్య అధికారులకు బీజేవైఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ ప్రతి వార్డులో విచ్చలవిడిగా వీధి కుక్కల బెడద అధికమైపోయిందని వీటి వీధిలో తిరువారు చిన్నారులపై మహిళలపై వృద్ధులపై దాడులు చేయడంతో గాయాల పాలవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని రెబిస్ వ్యాధికి సైతం గురవుతూ మృత్యువాత పడుతున్న పడుతున్న సంఘటనలు సైతం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం వానికి సంవారించే హక్కు లేదని కాని మున్సిపాలిటీ చట్ట ప్రకారం శునకాలు వృద్ధి చెందకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి వాటి సంఖ్య వృద్ధి చెందకుండా నివారించవచ్చని ఇలాంటి చట్టం మున్సిపాలిటీకి ఉన్నా కూడా స్థానిక మున్సిపల్ చైర్మన్ నేతృత్వంలోని అధికార పార్టీ మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజా సంక్షేమంపై కార్యక్రమాలపై



ఎలాంటి అవగాహన చిత్తశుద్ధి లేకపోవడంతో కార్యక్రమాలు చేయకపోవడంతో వీధి కుక్కల బెడద ఎక్కువైందని వాపోయారు. ఇకనైనా సమస్యపై వెంటనే స్పందించి మున్సిపాలిటీలో తీర్మానం చేసి నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బీజేవైఎం పెరపు ఆనంద్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాసికంటి సంపత్, కంతుల శంకర్, ఎగ్గిడి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## క్రీడా స్పోర్ట్స్ స్కూల్ నందు నాల్గోవ,అయిదోవ తరగతిలలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయి లో ఎంపిక.

సూర్యాపేట, జనవరి 14 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ నందు నాల్గోవ మరియు అయిదోవ తరగతిలలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయి లో తేది: 14-07-2023 న ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూర్యాపేట నందు ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ ఎంపికకు సూర్యాపేట జిల్లాలోని అన్ని గ్రామాల నుండి 126 మంది బాలబాలికలు హాజరైనారు. ఈ ఎంపిక కార్యక్రమమునకు హాజరైన బాలబాలికలుకు 09 మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించడం జరిగినది. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి తరగతి కి 10 బాలురు 10 బాలికలను ఎంపిక చేసి తేది: 27-07-2023 న రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపబడును. ఇట్టి కార్యక్రమములో శీఈఈ సెక్రెటరీ అజమ్ బాబు గారు, వ్యాయామ ఉపాధ్యాయల అధ్యక్షులు పి. మల్లేష్ గారు, జనరల్ సెక్రెటరీ ఐ. శ్రీనివాస్ గారు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ అందజేయడంలో అలసత్వం వద్దు

ప్రభాతవార్త, సూర్యాపేట: సీఎంఆర్ రైస్ అందజేయడంలో అలసత్వం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సీఎంఆర్ రైస్, ఇంటి స్థలాలు, ప్రభుత్వ జీవోలు 58, 59 అదే విధంగా ఎన్నికల రేషనలైజేషన్‌పై అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, మోహన్‌రావులతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లుల్లో సీఎంఆర్ రైస్ పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని సివిల్ సప్లయ్ డిటిలను ఆదేశించారు. సీఎంఆర్ రైస్ అందించని మిల్లులపై చర్యలు చేపట్టాలని, డిటిలకు మరి కొన్ని మిల్లులను కేటాయించాలని సూచించారు. త్వరలో ఎఫ్‌సిఐ అధికారులు, అదనపు కలెక్టర్లు ఆర్‌డీవోతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరుపేదలకు అందించే ఇంటి స్థలాల సంబంధించిన పట్టాలను సిద్ధం చేయాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే



నివృత్తి చేసుకుని సంబంధిత సైట్ నందు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పాలకవీడులో భూములను పరిశీలించి నివేదిక అందించాలని అలాగే ఇంటి స్థలాల ప్రక్రియ నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా ఇప్పటికే మొదటి విడత పరిశీలన చేసిన స్థలాలకు పట్టాలు సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల మార్పు, ఓటర్ల కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు. ఆర్‌డీవోలు కిషోర్‌కుమార్, రాజేంద్రకుమార్, ఎడి నాగేందర్, తహసీల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దాత ఉదారత

ఆలేరు, జూలై 14, ప్రభాతవార్త:



ఆలేరు మండలం కొలనుపాకలోని ఉప్పగడ్డవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత చెవ్వ కనకయ్య ఉదారతను చాటారు. పాఠశాలలోని మొత్తం 42 మంది విద్యార్థులకు రూ. 25 వేల విలువైన బూట్లు, సాక్సులు, టైలు, బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి. కృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల దాత కనకయ్య ఉదారతను చాటడం హర్షణీయమని, ఇదే స్ఫూర్తితో మరికొంత మంది దాతలు ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్రమంగా విశ్వాసం కలుగుతోందని, ఇందుకు క్రమశిక్షణతో కూడిన బోధన, మంచి ఫలితాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎ. లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మండల విద్య నోడల్ అధికారి కె. రవీందర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎర్ర లక్ష్మీ, పాఠశాల హెచ్‌ఎం జి. సరళ, జె. రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్‌ఎస్, జూలై 14, ప్రభాతవార్త: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ త్వరలో పరిపాలన కొనసాగిస్తున్నాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని పరిశుద్ధ కార్మికులు చేపడుతున్న సమ్మెకు సంఘీబావం ఆయన మా



ట్లాడారు. రెండు బిల్డింగులు నాలుగు రోడ్లు వేసి అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం కాదు సామాన్యుడికి విద్య వైద్యం మెరుగైన సాదుపాయాలు కల్పించినప్పుడే అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. 51 జీవన్ రద్దు చేసి 60 జీవనం కొనసాగించాలని పరిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ గోపాల్‌రెడ్డి, నామ ప్రవీణ్, దొంతి రెడ్డి సైదిరెడ్డి, గునగంటి మల్సూర్, దండా అరవింద్‌రెడ్డి, దేవేందర్, స్వామి నాయకుడు, శ్రీనివాస్‌నాయుడు, బైరు మహేష్‌గౌడ్, బిచ్చ నాయక్, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా ఉద్యమిస్తున్న సంఘం డీటీఎఫ్

ఆత్మకూర్‌ఎస్, జూలై 14, ప్రభాతవార్త:



డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ సేకరణ, మహాసభల విరాల సేకరణ కార్యక్రమం డీటీఎఫ్ ఆత్మకూర్‌ఎస్ మండలంలోని దాచారం, సూర్యతండ తుమ్మల పెన్‌పహాడ్, బొప్పారం, శెట్టిగూడెం, ఏపూర్, నశింపేట తదితర పాఠశాలలో శుక్రవారం చేపట్టింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిజాయితీగా ఉద్యమిస్తున్న సంఘం డీటీఎఫ్ అని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్.లింగయ్య అన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. పాఠశాలలో వర్క్ అడ్జస్ట్ మెంట్ నిబంధనల ప్రకారం జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ. అంతయ్య, ఎం. వెంకన్న, కె. యోగానంద్, పీ. కోటయ్య, బీ. వెంకటేశ్వర్లు, వీ. నాగార్జున పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి.

సూర్యాపేట, జనవరి 14 ప్రభాతవార్త: అనాధ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తారని హెడ్ కానిస్టేబుల్ పాలవెల్లి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అనాధాశ్రమాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగ్, షూలు, డిక్షనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 నుండి నేటి వరకు జిల్లా కేంద్రంలోని పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అనాధ ఆశ్రమాల నిర్వాహకులు, శ్రీనివాస్ రమేష్ మదిన వారి వనజ ఎస్సై జహంగీర్ సిబ్బంది శ్రీకాంత్ ఆరిఫ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీ రాజకీయ ప్లీనరీ విజయవంతం చేయాలి

ఆలేరు, జూలై 14, ప్రభాతవార్త: రేపు హైదరాబాద్‌లో జరిగే బీసీ రాజకీయ ప్లీనరీ, బీసీ డిక్లరేషన్ విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెరపు రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఈ సందర్భంగా తెలుపుతూ, హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో సభకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో జరిగే పదివేల మందితో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యూసీ, ఎగ్గిడి శ్రీశైలం, పెరపు సిద్దులు, శ్రీనివాస్, కుల్ల రాములు,పాల్గొన్నారు.

## నేడు ఆత్మకూర్‌ఎస్ మోడల్ స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ఆత్మకూర్‌ఎస్, జూలై 14, ప్రభాతవార్త: ఆత్మకూర్‌ఎస్ ప్రెస్ క్లబ్ సహకారంతో సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేడు జూలై 15న ఉదయం 11 గంటలకు ఆత్మకూర్‌ఎస్ మోడల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూపతి రాములు శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. జిల్లా జడ్జీలు, జడీషియల్ అధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, సీనియర్ న్యాయవాదులు, ఈ కార్యక్రమానికి హాజరై పలు న్యాయ సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

# ముంపు గ్రామ తిమ్మాపూర్ వాసులకు ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ

## -ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :

నృసింహా సాగర్ (బస్వాపూర్) రిజర్వాయర్ ముంపు గ్రామం అయిన బీ.ఎన్.తిమ్మాపూర్ గ్రామస్తులకు పునరావాసం కింద భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో హుస్నాబాద్ వద్ద కేటాయించిన స్థలంలో 1053 మంది బాధితులకు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇళ్ళ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎంతో మంది రైతులు తమ సాగు భూములను కన్న తల్లి లాంటి గ్రామానికి త్యాగం చేసిన బీ.ఎన్.తిమ్మాపూర్ గ్రామస్తులకు మనందరం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగం వల్లనే రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమవుతుందని తెలియజేశారు. గ్రామంలో నివసిస్తున్న 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరికి ఇళ్ళ స్థలాల పట్టాలను అందజేశామని అన్నారు. మొత్తం 93 ఎకరాల భూమిలో మౌళిక సదుపాయాలు కల్పించి ఇళ్ళ స్థలాలకు కేటాయించామని అన్నారు. బీ.ఎన్.తిమ్మాపూర్ ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వారి పెద్ద కొడుకులా నిరంతరం వారికి అండగా ఉంటానని



హామీ ఇచ్చారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ళ స్థలాలను కేటాయించినందుకు గ్రామస్తులందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొలుపు అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సుబ్బూర్, బీరు మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ డా.రెడ్డి, ఎంపీపీ రసాల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

భువనగిరి ప్రభాతవార్త:

రాచకొండ కమీషనరేట్ పరిధిలో పోలీసు స్టేసన్‌లో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ డిఎస్ చౌహన్ ఐపిఎస్ శుక్రవారం రామన్నపేట, చౌటుప్పల్ సర్కిల్‌లోని పోలీసు స్టేషన్‌లో సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా స్టేషన్‌ల కానిస్టేబుల్ ఇతర స్థాయిల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, 9 సంవత్సరకాలంలో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్రబాగాన నిలిచిందని అన్నారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఇరువర్గాల ఫిర్యాదులను ఇరువురి వాదనల విన్న తరావ్త పారదర్శకంగా సమస్య పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందని భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చ్యల వల్ల కమీషనరేట్ పరిధిలో వివిధ రకాల నేరాల శాతం చాలా తగ్గిందని, ఈ సందర్భంగా కమిషనర్ గుర్తు చేశారు. నేర దర్యాప్తులో సివిల్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలు, సాంకేతిక విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యాజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు,



వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్కఉ స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నెంబర్‌కి గాని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్, ట్రైనీ ఐపెస్ శివం ఉపాధ్యా, చౌటుప్పల్ ఏసీపీ వై.మొగులయ్య, రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతా మోతిరామ్, ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, వివిధ స్టేషన్‌లో సిఐలు, సర్కిల్ స్థాయి ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్‌లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వార్త పత్రిక వార్సికోత్సవ సంచికను ఆవిష్కరించిన బీర్ల ఐలయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవ సంచికను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 27 సంవత్సరాల నుండి ప్రజలకు ప్రభుత్వానికి సారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రిక కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ సోమెల వెంకటేష్, నియోజకవర్గ ఎంఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి గడ్డమీది నిఖిల్ గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, టి సెల్ మండల అధ్యక్షుడు పట్టు నాయక్, నాయకులు వెంకటేష్ యాదవ్,



సురేందర్ నాయక్, పల్లెపు రమేష్, నాగాయపల్లి శివ రాములు, సుధాకర్, కొన్ని దుర్వాసులు, గోనె గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు, పర్మినెంట్ చెయ్యాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెకు శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపి కార్మికులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినిత్యం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. అందుకు రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీకి కార్మికులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, బొరెడ్డి వనజ హనుమంతరెడ్డి, మండల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, కార్యదర్శి భూషి శేఖర్, కోశాధికారి తోటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు పలుగుల్ల ప్రశాంతి, భువనేశ్వరి, పోచమ్మ, ఆశీర్వాదం, చింటూ, వరలక్ష్మి, మహేష్, యాదయ్య, పుష్ప, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గృహిణికి ఎక్స్‌గ్రేషియా చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని మొగిలిపాక గ్రామంలో ఇటీవల బట్టలు ఉతికి ఆరేస్తుండగా విద్యుత్ శాక్కు గురైన షేక్ ననిబి మృతి చెందగా విద్యుత్ శాఖ సహకారంతో ప్రభుత్వం నుండి రూ.5లక్షల చెక్కు మంజూరు కాగా శుక్రవారం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్, విద్యుత్ శాఖ డీఈ భాస్కర్ రెడ్డి, జేఏఓపి విశాలలు, మృతిరాలు భర్త షేక్ రసూల్‌కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలిపాక సామంత్, జూనియర్ అసిస్టెంట్ జహంగీర్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వీరులకు చేతికర్రలు పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని సింగారం గ్రామంలో శుక్రవారం ఆరుట్ల ఫౌండేషన్ సహకారంతో సాయుధ పోరాట వీరులు ఆరుట్ల కమలదేవి రామచంద్రా రెడ్డి జ్ఞాపకార్థంగా వారి వారసురాలైన ఆరుట్ల మమత, గ్రామ సర్పంచ్ జామ యాదయ్య ఆధ్వర్యంలో ఉచిత చేతి కర్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డాక్టర్ కిరణ్, గ్రామపెద్దలు పంజాల భద్రాద్రి, పంజాల సత్తయ్య, వృద్ధులు పాల్గొన్నారు.

# ఉధృత్తంగా మారుతున్న కార్మికుల సమ్మె -ఉసురు మంటున్న పల్లె ప్రజానీకం

గుండాల ప్రభాతవార్త:

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఉధృతంగా మారుతుంది. ఫలితంగా గ్రామాల్లో మంచినీటి సమస్యతోపాటు మౌలిక సమస్యలు ఎక్కడికక్కడ పేరకుపోతున్నాయి. ఫలితంగా నీళ్లు ఉండి, నిండు వర్షాకాలంలో గుక్కెడు మంచి నీళ్ళ కోసం అలమటించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యను అధిగమించడానికి స్థానిక సర్పంచులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న పలించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రంగా గ్రామాల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరేలా నివేదికలను పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఇలా ఉండగా ఈనెల 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికులు సెలవు పెట్టి సార్వత్రిక సమ్మెలో కొనసాగుతున్నారు. ఫలితంగా గ్రామాల్లో మౌలిక సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయి. కనీసం మంచినీళ్ల సరఫరా చేయాల్సిన పంపు డ్రైవర్ సైతం సార్వత్రిక సమ్మెలో కొనసాగుతుండడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంతటి సమస్యల సుడిగుండం నడుమ సార్వత్రిక సమ్మెను గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను పరిష్కరించడానికి అధికారులు చొరవచూపకపోతే తామేలా ఎలా అభివృద్ధి పనులు చేయాలోనని, ఎటుపోవాలని స్థితిలో గ్రామ పంచాయతీ సర్పంచ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత పది రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు వినూతనమైన శైలిలో సమ్మె నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో వారికి అఖిలపక్షాల నుండి సంపూర్ణ సంఘీభావం మద్దతు లభిస్తుండటంతో కార్యాచరణ సమ్మె ఉధృతంగా గుండాల మండలంలో మారింది.

# లైసెన్స్ లేకుండా ధాన్యం వ్యాపారం చేయెద్దు

## మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్

*నేరేడుచర్లటౌన్ జూలై 14 ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్ కమిటి లైసెన్స్ లేకుండా ధాన్యం క్రయ,విక్రయాలు చేయకూడదని నేరేడుచర్ల మార్కెట్ కమి టి చైర్మన్ నాగండ్ల శ్రీధర్ హెచ్చరించారు. శుక్రవారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ధా న్యం వ్యాపారస్థులు, కాన్వాసింగ్ కేం ద్రాలవారితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వా నాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా మిల ్లర్లకు, రైతులకు అనుసంధానంగా ఉండాలని కోంరు. మార్కెట్ ఆదాయం పెంపొందించి బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్



కార్యదర్శి సన్నీ, వ్యాపారస్థులు భువనగిరి అంజయ్య, మీలా శ్రీనివాస్, సత్యనారాయణ, బోగాల వెంకటరెడ్డి, యాదాశేఖర్, మాశెట్టి మోహన్, చారి, రాము, కట్ట వెంకటరెడ్డి, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ

*నేరేడుచర్లటౌన్ జూలై 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన ్న ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన హైద్రాబాద్‌లో స్థిరపడిన డాక్టర్ వల్ల ంశెట్ల లూనా తండ్రి డాక్టర్ వెంకట్ రామ్‌ప్రసాద్ మామ దివంగత డాక్టర్ నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు పేరుతో విరాళంగా ఇచ్చిన బూట్లను శుక్రవారం గ్రామసర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి ఎల్లబో యిన లింగయ ్య, కనకదుర ్గ ట్రస్ట్ చైర్మన్ వల్లంశెట్ల లచ ్చయ ్య, అరిబండి రామచంద్రయ్యలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన, నాణ్యమైన విద్యనందిస్తున్నందున విద్యార్థుల ను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు చేయూతనందిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరికొండ



అనిల్‌కుమార్, ఎన్.విజయకుమారి, ఎస్ఎంసి చైర్మన్ ఎం.సావిత్రి, పెరుగు నాగరాజు, అల్వాల శ్రీధర్, పెండెం హరిబాబు, ఊట్కూరి సైదులు, సిద్దపంగు రామకృష్ణ, ఉపాధ్యాయులు డి.వీర్య, డి.శ్యాంప్రసాద్, ఎం.వెంకన ్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది న్యాయమైన కోర్కెలను అమలు చేయాలి

*మేళ్ళచెరువు జూలై 14 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండలస్థాయి గ్రామపంచాయితి సిబ్బంది, పారిశుద్ధ్యకార్మికుల 9వరోజు నిరవధిక సమ్మె నిరసనలతో కొనసాగింది. కళ్లకు నల్లబ్యాడ్జీలను ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. తదుపరి అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సమ్మె సభలో సంఘ అధ్యక్షుడు అన్నెపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతినిత్యం గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం, పరిశుభ్రత కోసం, హరితహారం మొక్కల పెంపకం కోసం రాత్రింబవళ్లు నిరంతరం పని చేస్తున్న నిరుపేద గ్రామపంచాయితీ సిబ ్బంది, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన కోర్కెలను దయతో ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే అమలు చేయాలని కోరారు. వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 25వేలు ఇవ్వాలని, మల్టీపర ్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామపంచాయితీలో పనిచేస్తున్న



నిరుపేద ఉద్యోగుల ను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మె శిబిరంలో పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగెవెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత ్యం, చినపంగు కోటయ ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చ లమల వెంకటేశ్వర్లు, భూక ్య సైదా, నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య, కాశీనాథం, జ్యోతి, రాణి, వనిత, మరియమ్మ, భూలక్ష్మితోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధ చిన్నారులను అక్కున చేర్చుకున్న కోమటిరెడ్డి

*నల్లగొండటౌన్ జూలై 14 ప్రభాతవార్త*

పట్టణంలోని పానగల్ మిషన్ భగీరథ 35 ఎంఎల్ నీటి శుద్ధికేంద్రంలో పని చేస్తున్న సింగం పుష్పలత తన నివాసంలో గురువారం (జూలై 13) రా త్రి ఆత్మహత్య చేసుకుంది. పుష్పలత భర్త ్రహేష్ మిషన్ భగీరథలో ఆపరేటర్‌గా పని చేస్తుండేవాడు. ఇతను కూడా ఏడాది క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహేష్ స్థానంలో పుష్పలతకు ఉద్యోగం వచ్చింది. చాలీచాలని వేతనాలు, ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇద్దరు పిల్లలను సాకలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు.ఈ విషయం తెలిసి పేదల పెన్నిధి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో బాధపడ్డారు. శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పిల్లలను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన తరుపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు. పుష్పలతపని చేస్తున్న జీవిపిఆర్



సంస్థ ప్రతినిధులను అక ్కడకు పిలిపించారు. సంస్థ తరపున చెరో రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంస్థ ఏర్పాటు చేసే సమయంలో భూమి అవసరమై మహేష్ దగ్గరున్న మూడు ఎకరాలు తీసుకొని అతనికి ఉద్యోగం ఇచ్చారు. అందుకే పిల్లలకు జివిపిఆర్ సంస్థ ఆర్థిక సహాయం చేయాలన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన టు టౌన్ ఎస్ఐ ఆవుల నాగరాజు

*నల్లగొండటౌన్ జూలై 14 ప్రభాతవార్త*

నల ్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని విటికాలనీ వారి నివాసంలో ఇటీవల నూతనంగా నల్లగొండ టుటౌన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆవుల నాగరాజు శుక్రవారం మం ్యాదపూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛం అందజేశారు.ఇక్కడ పని చేస్తున్న ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సిఐగా పదో న్నతిపై డిసిఆర్‌బికి బదిలీ అయ్యారు.



## హుజూర్ నగర్



# నేరేడుచర్లలో విఐ షోరూం ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ జూలై 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని జాన్‌పహాడ్ రోడు ్డలో శు క్రవారం ప్రముఖ మొబైల్ నెట్‌వర్క్ కంపెనీ విఐ షోరూ ంను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏరియా మేనేజర్ గోపి కేసన, విఐ డిస్ట్రిబ్యూటర్ సుంకర క్రాంతికుమార్‌లు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాన నెట్‌వర్క్‌లుగా ఉన్న ఐడియా, వొడా ఫోన్ నెట్‌వర్క్‌లు ఒక ్కటే వినియోగదారులకు నాణ్యమైన సేవలందించేందుకు కృషి చేస్తుందని, మరి కొద్ది రోజులలో పూర్తి స్థాయి 5జి నెట్‌వర్ ్క సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మేనేజర్ కట్టోజు నరేష్, బొమ్మకంటి స్వామి, మాధవరెడ్డి, శ్రీనివాస్, అరవింద , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

*నేరేడుచర్లరూరల్ జూలై 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జిల్లా పరిషత్ నుండి మంజూరైన రూ.7లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శు క్రవారం జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొర్రపిడత సైదులు, మత్స్యశాఖ చైర్మన్ పంగ నాగరాజు, గ్రామ ప్రధానకార ్యదరి ్శ మిడతపల్లి శ్రీ ను, మండల యూత్ అధ్యక్షుడు పత్తేపురం వెంకటేశ్వర్లు, వార్డుమెంబర్ పున ్నయ్య, నాగేశ్వరరావు, మట్టారెడ్డి,యోగానందం, రాపోలు మహేష్, పాతకోటి సోమయ్య, వినోద్, కోట నాగయ్య, రాంబాబు, అనిల్‌తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని ఏకానామ ఉత్సవం

*మేళ్ళచెరువు జూలై 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం 24గంటల ఏకానామ ఉత్స వం అత్యంత వైభవంగా ముగిసిం ది. కామిక ఏకాదశి, గురు ఏకాదశి కార్యక్రమాలలో భాగంగా స్వామివారి ఏకానామం, సామూహిక సత ్యనారాయణ స్వామివారి వ్రతములు, పంచామృతాభిషేకములు, విష్ణుసహస్ర నామపారాయణములు, సప్తహారతులు, భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు ఉత్సా హభరితంగా, కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచారు ్యలు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల వేతనాలు రూ. 20 వేలకు పెంచాలి

*పెన్‌పహాడ్, జూలై 14 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికుల వేతనాలు రూ. 20 వేలకు పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిపి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరినా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సమ్మెను విచ్ఛిన్నం చేయుటకు నిర్బంధం ప్రయోగించినా ఉద్యమం ఆగదన్నారు. పంచాయితీ ఉద్యోగ, కార్మికుల శ్రమ వలన దేశంలో అనేక అవార్డులు పొందిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. జీవో 60 ప్రకారం సఫాయి కార్మికులకు రూ. 15,600, కారోబార్, బిల్ కలెక్టర్. ట్రాక్టర్ డ్రైవర్‌లకు రూ. 19500 ఇవ్వాలని పేర్కొన్నా ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 50 వేల మంది ఉద్యోగ కార్మికులకు వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయ్యాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు, సాధారణ భీమా రూ. 5 లక్షలు పోస్టాఫీస్‌లో ప్రభుత్వం జమ



చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు దశల వారీగా ఆందోళనలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు కామళ్ల శ్రీను, జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, తెలురి కుమార్, పగిడి వెంకన్న, రణపంగి వెంకన్న, నర్సయ్య, దోసపాటి విజయ్‌కుమార్, ఎడవెల్లి ఎల్లమ్మ, సిరివెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె

*కనగల్, జూలై 13 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. శుక్రవారం కార్మికులు సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కారి ్మకులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం కార్మికులకు రూ. 9500 వేతనం చెల్లిస్తుందని, దీనికి తోడు మల్టీపర్పస్ విధానాన్ని తీసుకువచ్చి అనేక మంది కార్మికుల ప్రాణాలు బలిగొన్నదన్నారు. తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, వేతనాల కోసం ప్రత్యేక అకౌంట్ నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కారి ్మక సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలన్నారు. లేని పక్షంలో ఈ కార్యక్రమంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కానుగు లింగస్వామి, పిన్నపురెడ్డి శేఖర్‌రెడ్డి, విజయ్, కొంగల నర్సింహ, దాసరి వనమ్మ, సూరవరం భిక్షం, తలారి జానకిరాములు, వాకిటి యాదగిరి, శివ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం

*పెన్‌పహాడ్, జూలై 14 ప్రభాతవార్త*

కార్మికులందరూ సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కరించబడతాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట తమ సమస్యల పరిష్కారానికి గత తొమ్మిది రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జూటా మాటలతో పరిపాలన సాగిస్తున్నారని గత తొమ్మిది సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న కెసిఆర్ తాము అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవని, అందరినీ పర్మినెంట్ చేసామతమని చెప్పి కార్మికులకు నష్టం కలిగించే జీవో 51 ప్రవేశపెట్టారన్నారు. దీంతో మల్టీపర్పస్ విధానంతో గ్రామపంచాయితీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జీవో 60 ప్రకారం వెంటనే వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించి వారిని పర్మినెంట్ చేయాలన్నారు. శ్రమ దోడిపి ద్వారా అవార్డులు పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం పారిశుద్య కార్మికులను పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు.



సమస్యలను సాధించే వరకు కార్మికులు సమ్మె కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోకల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, రాపర్తి వెంకన్న, చెన్ను రమణారెడ్డి, ధనుంజయ్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, మామిడి శ్రీనివాస్, తాళ్లపెల్లి మధు, రామకృష్ణ, నరహరి, కృష్ణ, కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, నర్సయ్య, దూదియా తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జీజేఆర్ మండల స్థాయి క్రీడలు

*పెన్‌పహాడ్, జూలై 14 ప్రభాతవార్త*



జీజేఆర్ మండల స్థాయి క్రీడలు గత మూడు రోజులుగా నిర్వహిస్తుండగా శుక్రవారం ముగిశాయి. మండల కేంద్రంలోని కెజిబివి ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఈ క్రీడలు నిర్వహించగా మూడు రోజులుగా మహిళలు, పురుషుల కబడ్డి, ఖోఖో, వాలీబాల్, షాట్‌పుట్, మహిళా కోలాటం, క్రికెట్, ముగ్గుల పోటీలు రసవత్తరంగా సాగాయి. కాగా మహిళా కబడ్డి క్రీడలో తంగెళ్లగూడెం గ్రామం ప్రధమ బహుమతి సాధించగా నాగులపాటి అన్నారం ద్వితీయ బహుమతిని సాధించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా ఆడనున్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎస్ఐ నర్సింగ్ వెంకన్న అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, కోఆప్షన్ రఫీ, నాయకులు బాదె ధర్మయ్య, ఊరుకొండ రాధాకృష్ణ, ధనియాకుల సత్యనారాయణ; మామిడి శోభన్‌బాబు, ఒగ్గు గోపి, గూడిపూరి రవి, పిటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దళితులను దగా చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

*తుంగతుర్తి 14 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అన్ని రంగాల్లో దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో దళిత మోర్చ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి దళిత బంధు కుటుంబానికి దళిత బంధు పథకం వర్తింపజేయాలన్నారు. దళితులందరికి డబుల్ బెడ్ రూం ఇవ్వాలని, డప్పులు కొట్టే వారికి, చెప్పులు కుట్టే వారికి ప్రతి నెల రూ.5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పోరేషన్‌ను రద్దు చేసి దళిత బంధు పేరుతో కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తూ సామాన్య దళితులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. దళితులకు కేటాయించిన గురుకులాల్లో కూడా సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కెసిఆర్ కేబినేట్‌లో ఒక మాదిగ మంత్రి లేకపోవడం విచారకరమన్నారు. చావులో కూడా దళితులపై బిఆర్ఎస్ పార్టీ వివక్షత చూపుతుందన్నారు. దళిత ఎమ్మెల్యే కంటోన్మెంట్ సాయన్న, గాయకుడు సాయిచంద్‌లపై అధికార లాంఛనాలతో చేయకుండా వివక్షత చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ మండల అధ్యక్షుడు శ్యాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, మాజీ సర్పంచ్ అంబటి రమేష్, శ్రీహరి, లక్ష్మణ్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల నుండి బిజెపిలో చేరికలు

*సూర్యాపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని లక్ష్మీతండ గ్రామంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 100 మంది శుక్రవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని, పేదలకు సొంతింటి కల నెరవేరాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెన్న శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉప్పు శ్రీనివాస్, సలిగంటి వీరేంద్ర, మండల నాయకులు ఇంద్రకంటి శంకర్, మొండికత్తి శివాజి, మామిడి వెంకన్న, బోర రమేష్ యాదవ్, మహిళా నాయకురాలు అనసూర్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

*సూర్యాపేట కల్చరల్, జూలై 14 ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా ఉన్నటువంటి సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఐఎన్‌టియుసి మెడికల్ భవన్‌లో జిల్లా ఐక్య కార్మిక సంఘాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని



నాగన్నగౌడ్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్‌లు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని సెంట్రల్ ట్రేడ్ యూనియన్‌ల చేపట్టిన కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## శాకాంబరి దేవి అలంకారంలో కొలువైన జ్ఞాన సరస్వతీదేవి

*సూర్యాపేట కల్చరల్, జూలై 14 ప్రభాతవార్త*

స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ వాసవి మాతను ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భ ంగా శాకాంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా వేకువజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక లలితా సహస్ర నామ పారా



యణం, వాసవి పారాయణం, భజనలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు శింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు గుండా శ్రీధర్, పసుమర్తి కృష్ణమూర్తి, తల్లాడ సోమయ్య, చిలుకల శ్రీనివాస్, ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ అన్నావజ్జుల కృష్ణమూర్తి శర్మ, మహిళా భక్తులు, పాల్గొన్నారు.

# సమగ్ర గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

*గుర్రంపోడ్, జులై 14, ప్రభాతవార్త :*



గుర్రంపోడ్ మండలం మక్కపల్లి గ్రామంలో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే నోముల భగత్ హాజరయ్యారు. మక్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పార్లపల్లి, కొత్తగూడెం గ్రామాలలో రూ. 20లక్షల వ్యయంతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యేకు అడుగడుగున గ్రామస్తులు జననీరాజనం పలికారు. గ్రామ సమస్యల సత్వర పరిష్కారం, గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామంలో వీధి వీధి వాడ కలియ తిరిగారు. గ్రామంలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ గ్రామస్తులను ఆరా తీశారు. త్రాగునీటి సమస్యను పరిష్కారించాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో ప్రజల అవసరాల కొరకు నీటి సమస్య పరిష్కారానికి 7హెచ్పి మోటార్‌ను మంజూరు చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీకి 30 నుంచి 50 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్య మన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొందపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, సర్పంచ్ బాల్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి దోటి చంద్రమౌళి, సర్పంచ్‌లు చాడ చక్రవర్తి, జక్కల బాస్కర్, కేసాని యాదగిరిరెడ్డి, సల్వాది గణేష్, పోలే రామ చంద్రం, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, మాజి ఎంపిటిసి కేసాని వెంకట్‌రెడ్డి, రొంటి మల్లయ్య, మండల సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, భాషా పాక యాదయ్య, కమల రాములు, వలిశెట్టి మధు కార్య దర్శి పోలే చక్రవర్తి, యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వీరాజ్, రైతు సంఘం అధ్యక్షులు తేలు కుంట్ల కుమారరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మారపాక నరేందర్, పుట్టపాక శంకర్, మేడి లింగయ్య, మారపాక వెంకటయ్య, ఉప సర్పంచ్ కూర శ్రీను, కున్‌రెడ్డి శంకర్‌రెడ్డి, సందీప్, బొల్లం యాదయ్య, బొల్లం కృష్ణ, పుట్టపాక వెంకట్, దండు యాదయ్య, కుందారపు యాదగిర, సేతారాళి యాదగిరి, ఊట్కూరి లక్ష్మారెడ్డి, ముద్దం రమేష్, మారకపాక లింగయ్య, కుంభం గోవర్ధన్, బొల్లం మల్లయ్య, గొడుగు వెంకటయ్య, మారపాక చంద్రయ్య, పులమని సైదులు, శంకర్, కరుణాకర్, జిల్లా కృష్ణ, పామనగండ్ల వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల భవన నిర్మాణం కొరకు భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*



నల్లగొండ జిల్లా కేంద్రంలో బిసి కుల సంఘాల భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించిన జిల్లా మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బిసికుల సంఘాల భవన నిర్మాణం కొరకు ఖాళీ స్థలం మరియు బిసి కమ్యూనిటీ హాల్ కోసం (ముదిరాజ్, మున్నూరుకాపు, కుమ్మరి, అరెకటిక, బట్రాజు, పూసలి) 1ఎకరం 60 గజాల భూమిని కేటాయించి శుక్రవారం నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, వట్టిపల్లి శ్రీనివాస్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి, రామరాజు, ముదిరాజ్ నాయకులు రిటైర్డ్ ఎమ్మార్వో శంకర్, ఎంబిసి కులాల నాయకులు కొండూరు సత్యనారాయణ, మున్నూరుకాపు నాయకులు వెంకట నర్సయ్య, కుమ్మరి శాలివాహన నాయకులు నిమ్మనగోటి కృష్ణయ్య, అరెకటికనాయకులు గోవింద శంకర్, పూసల కుల నాయకులు పసుపులేటి సీతారాములు, బిసినాయకులు సోమ మల్లయ్య, కంది సూర్యానారాయణ, శ్యాంసుందర్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

*కేతేపల్లి, జులై 14, ప్రభాతవార్త:*



నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కందికంటి రాజశేఖర్ మరియు కందికంటి ముత్తయ్య ప్రమాదవశాత్తు మం ణించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాస్ శ్రీధర్ ఆదేశానుసారం కేతేపల్లి మండలం ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్‌తో కందికంటి రాజశేఖర్ కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్‌తో కందికంటి ముత్తయ్య కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొళ్ళ వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీను, సందీప్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముద్దం విజయ్, దుర్గం శంకర్, రాంబాబు, నగేష్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ మండల నాయకులు జ్యోతి బస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## .... జయవీర్‌రెడ్డి

*త్రిపురారం, 14జులై, ప్రభాతవార్త:*

పల్లెల్లో పారిశుధ్యం, పచ్చదనం ,పర్యావరణ రక్షణతోపాటు గ్రామాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్న పంచాయితీ కార్మికుల న్యాయ మైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయితి ఎంప్లాయిస్ అండ్ కార్మికుల జెఏసి ఆధ్వ ర్యంలో చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పంచాయితీల అభివృద్ధికి ఎన్నో నిధులు కేటాయిస్తు న్నామన్న ప్రభుత్వం వారి కృషితో జాతీయ స్థాయిలో అవార్డులు పొంది నప్పటికీ వారి సమస్యలపట్ల వివక్షత చూపడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ బాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, నాయ కులు బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, వెంకట్‌రెడ్డి, ఎస్‌కె.హుస్సేన్ , అమరేందర్‌రెడ్డి, వెంకట్రామ్ నాయక్, సైదులు, రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ నియామకం వాలంటీర్ వేతనం చెల్లిస్తామన్న కస్తూరి ఫౌండేషన్

*చండూరు రూరల్, 14జులై, ప్రభాతవార్త:*



చండూరు మండలం ఇడికుడ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 3.5లక్షల వ్యయంతో పాఠశాలలో మరమ్మత్తులు చేపట్టి భవనానికి రంగులు, బోర్ మోటార్ ఏర్పాటు చేశారు. అందుకు కృతజ్ఞతగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్‌ను పాఠశాలలో ఉపాద్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాలంటీరును ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు శ్రీచరణ్‌ను కోరగా, అందుకు వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం బిఈడి విద్యార్హత కలిగిన ఇరిగి సంధ్యను పాఠశాల వాలంటీర్‌గా పాఠశాల సిబ్బంది నియమించగా, వాలంటీర్ వేతనాన్ని పూర్తిగా ఫౌండేషన్ చెల్లిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, యువకులు కస్తూరి శ్రీచరణ్‌కు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, పాఠశాల ఉపాద్యాయులు నరేష్, పంతంగి గిరిగౌడ్, పేసర్ల హరీష్, సీత రాజీవ్, కిరణ్, సైదులు, ముత్తయ్య, కదారి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల షెడ్, శానిటేషన్ మెటీరియల్ స్టోర్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ మున్సిపాలిటీ వాహనాల షెడ్ మరియు శానిటేషన్ మెటీరియల్ స్టోర్‌ను నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం రోజున మున్సిపాలిటీ వాహనాల షెడ్ మరియు శానిటేషన్ మెటీరియల్ స్టోర్‌ను అకస్మికంగా తనిఖీ చేయగా ఆ సమయంలో 21 ఆటోలు మరియు 10 ట్రాక్టర్లు షెడ్డులోనే ఉన్నవి ఇట్టి విషయాన్ని ఎస్ ద్వారా తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా శానిటేషన్ స్టోర్‌లో పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగించే స్టాక్ ఎంట్రీ మరియు డిస్ట్రీబ్యూషన్ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. బ్లీచింగ్, సున్నము, కెమికల్, పొరకలు, సిబ్బందికి పంపిణీ చేసే దుస్తులు, అప్రోన్స్, మరియు ఇతర మెటీరియల్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి లోటుపాట్లను గుర్తించి సంబంధిత ఉద్యోగులతో కలిసి మెటిరియల్ సంబంధించిన బిల్లులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవీందర్, దిలీప్ భార్గవ్, ఎస్ఐలు గడ్డం శ్రీనివాస్, సురిగిశంకర్, సి.హెచ్ నాగరాజు, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో వ్యాపారుల పాత్ర అభినందనీయం



సాయుధ రైతాంగ పోరాటానికి ఊతమిచ్చింది వ్యాపారులే

## 16న సేవాంకిత సభ

## ఇష్టాగోష్టిలో మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట : సమాజ సేవలో వ్యాపారుల పాత్ర అభినందనీయమని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊతమిచ్చింది వ్యాపారులేనని జై ఆంధ్రా ఉద్యమానికి వ్యతిరేకంగా పోరు సాగించింది సూర్యాపేటే అని, ప్రజా ఉద్యమాలకు సూర్యాపేట పెట్టిన పేరు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య ప్రముఖులతో జరిగిన ఇష్టాగోష్టి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఉద్యమం వెనుకాల వ్యాపార వర్గాల పాత్ర కీలకమన్నారు. నాటి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం ఈ గడ్డ నుండే ప్రారంభమైందన్నారు. 1969, తెలంగాణ తొలిదశ ఉద్యమం మొదలుకుని 1972లో జరిగిన జై ఆంధ్ర ఉద్యమానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి చైతన్యానికి మారుపేరుగా సూర్యాపేట నిలిచిందన్నారు. 1998లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై తెలంగాణ జన సభ పేరుతో వేరు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నేల సూర్యాపేటేనని గుర్తు చేశారు. బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, ఉప్పల మల్సూరులు సూర్యాపేటకు చెందిన వారు కావడం గర్వపడే అంశమన్నారు. ఈ మహనీయుల స్ఫూర్తి వర్తమానానికి అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపారానికే పరిమితం కాకుండా వారి ప్రోత్సాహంతోనే ఉద్యమాలు సాగాయన్నారు. జిల్లా కేంద్రంలో బాల భవన్ ఏర్పాటుకు వనమా వెంకట్రామయ్య గొప్పతనమన్నారు. వారిని స్మరించుకునేందుకే ఈ నెల 16న జిల్లా కేంద్రంలో సేవాకింత సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆవిష్కరించిన కెసి గుప్తా విగ్రహం రోడ్ల విస్తరణతో పక్కకు పోయినందున అదే రోజు తిరిగి ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, శ్యామ్, బండారు రాజా, రాచర్ల కమలాకర్, మీలా వంశీ, లలిత ఆనంద్, గుండా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# గుత్తా పొద్దు తిరుగుడుపువ్వు

- ఊసరవెల్లి తరహాలో నేను రంగులు మారను
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండటౌన్ జూలై 14 ప్రభాతవార్త : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పొద్దు తిరుగుడు పువ్వు అని ఊసరవెల్లి తరహాలో ఆయనలాగా నేను రంగులు మారనని భువనగిరి పార్లమెంట్ సభ్యులు గుత్త సుఖేందర్‌రెడ్డిపై మండిపడ్డారు. శు క్రవారం జిల్లా కేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా దెబ్బకు లాక్ బుక్‌లు మాయం చేశారని ఆరోపించారు. ఆ బుక్‌లను ప్రగతిభవన్‌కు తరలించారని తెలిపారు. తెలంగాణలో ఫ్రీ పవర్ మంటలు జరుగుతున్నాయని అన్నారు. ఉచిత విద్యుత్ చర్చకు నేను సిద్దమే మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ కెటి ఆర్‌కు సవాల్ విసిరారు. నల్లగొండ, సిరిసిల్లా జిల్లాలలో ఎ ఒక ్క సబ్‌స్టేషన్ కైనా కెటిఆర్ రాగలడా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో 11 గంటలు మించి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని హెచ్చరించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లబోతు భాస్కర్‌రెడ్డి జానారెడ్డి బ్యాగులను మోసాడని ఆయన దుయ్యబట్టారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన : కలెక్టర్ ఎస్ వెంకట్రావు





సూర్యాపేట, జనవరి 14ప్రభాతవార్త : శుక్రవారం కూడా కూడా రోడ్డు దగ్గరలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ కార్యాలయ పనులను కలెక్టర్ పరిశీలించారు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి చాంబర్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ల గదులో జరుగుతున్న పనులను పరిశీలించారు ఛాంబర్ లో నందు సుందరీ కరణ లైటింగ్ ఏర్పాట్లపై గుత్తేదారితో చర్చించారు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఈనెల 24వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానునందున పనులు వేగం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు అనంతరం సూర్యాపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గరలో నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ సముదాయాన్ని పరిశీలించి మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డికి తగు సూచనలు చేశారు సూర్యాపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ప్రజలకు రైతులకు వ్యాపారులకు అన్ని మౌలిక సౌకర్యాలతో సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఖ్జీ బఞ నరసింహ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ యాకోబ్, ఆర్ అండ్ బి ఏ ఈఈ ప్రీతి, గుత్తేదారు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిపథంలో పారిశ్రామిక రంగం: జయేష్ రంజన్

చిట్యాల రూరల్, జూలై 14 ప్రభాతవార్త



రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగుమం చేసిందని, టిఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులను సింగిల్‌విండో ద్వారా ఇస్తున్నదని, పారిశ్రామికవేత్తలకుఎ ఇది ఎంతో మంచి అవకాశమని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు. మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామ శివారులో రైల్వే శాఖ అనుమతితో ఎంపీఎల్ గ్రూప్ ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ హబ్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ, ఎంపీఎల్ గ్రూప్ చైర్మన్ రాంనిరంజన్ అగర్వాల్, ఎంపీఎల్ గ్రైప్ డైరెక్టర్ వినోద్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ బి. నాగ్యలతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ లాజిస్టిక్ హబ్ ద్వారా బొగ్గు ఉత్పత్తులు, రైతులకు అవసరమైన ఎరువులు, పండించిన ఆహార ధాన్యాలు, నిర్మాణ రంగానికి అవసరమైన సిమెంట్, ఇనుము ఎగుమతులు సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. తద్వారా రవాణా ఖర్చులు తగ్గి ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయన్నారు. రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా చిట్యాలలో లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా తెలంగాణతో పాటుగా దేశంలోని 14 రాష్ట్రాలకు వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతుల సేవలు అందనున్నట్లు తెలిపారు. లాజిస్టిక్స్ హబ్ విస్తరణకు రైల్వేశాఖ సహకరిస్తుందని చెప్పారు. ఎంపీఎల్ గ్రూప్ చైర్మన్ రాంనిరంజన్ మాట్లాడుతూ చిట్యాలతో పాటుగా రాష్ట్రంలోని జడ్చర్ల, నిజామాబాద్, జహీరాబాద్ ప్రాంతాల్లోనూ లాజిస్టిక్స్ హబ్‌ను ఏర్పాటు చేసి సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎల్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనలో మాదిగలకు అడుగడుగున అన్యాయం



తుంగతుర్తి 14 ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మాదిగలకు అడుగడుగున అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మెన్ మందుల సామేల్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్నికల ముందు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి కెసిఆర్ మాదిగలను మోసం చేశాడని అన్నారు. రాష్ట్ర జనాభాలో ఒక శాతం ఉన్న వెలమలకు నాలుగు మంత్రి పదవులు ఉన్నాయని అదేవిధంగా నాలుగు శాతం ఉన్న రెడ్లకు ఆరు మంత్రి పదవులు, రెండు శాతం ఉన్న మాలలకు ఒక మంత్రి పదవి, యాదవులకు, ముస్లింలకు, గౌడ్లకు మంత్రి పదవులు ఉన్నాయని రాష్ట్ర జనాభాలో 12 శాతం మాదిగలున్న మంత్రి వర్గంలో మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అడుగడుగున అవమానపరుస్తూ మాదిగలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తే ఆ ఉద్యమాన్ని బతికించింది మాదిగలేనని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అడిగితే అక్రమంగా నన్ను అరెస్టు చేసి జైల్లో వేశారని ఆరోపించారు. ఆనాడు ప్రాంతీయ వాదం కావాలని ఆందోళనలతో పోరాటం చేస్తే తీరా తెలంగాణ వచ్చినంక ఈ నియోజకవర్గంలో ప్రాంతీయేతరుడైన గాదరి కిషోర్‌కుమార్‌కు టికెట్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మాదిగ బిడ్డ మందుల సామెల్‌కు టికెట్ ఎందుకు నిరాకరించారని ప్రశ్నించారు. రెండుసార్లు టికెట్ వస్తుందని ఆశతో ఉంటే మూడోసారి కూడా తిరుమలగిరిలో కెటిఆర్ సమావేశంలో గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించండి అని చెప్పడం ఎంతవరకు సబబన్నారు. మాదిగ జాతి నా కొడుకులు అంటూ కిషోర్ అవమానపరిచే విధంగా మాట్లాడిన అతనితో క్షమాపణ చెప్పించాల్సి ంది పోయి కెటిఆర్ 40 వేల మెజార్టీతో గెలిపించండి అని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ప్రతి రాష్ట్రంలో మాదిగలకు మంత్రి పదవులు ఇచ్చారని కానీ తెలంగాణలో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం లేదని అన్నారు. మాదిగల ఐక్యత చాటడం కోసం ఆగస్టు రెండో వారంలో మాదిగల విశ్వరూపం పేరుతో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలు ఏకతాటిపై వచ్చి మాదిగల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందుల సామెల్, ఒరుగంటి సత్యనారాయణ, భిక్షం, శ్రీనుతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల సామెల్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.